# తొలిమెట్టు విజయవంతం చేయాలి




16లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 17, మార్చి 2023 | 16 పేజీలు





తహశీల్దార్, ఆర్డీఓ, మైనింగ్ ఎడికి ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

గత రెండు నెలల నుంచి ప్రొక్లైన్‌తో మట్టి తవ్వకాలు

కోట్ల రూపాయల సంపద దోచుకుంటున్న అక్రమార్కులు

## ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి

# తవ్వకాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలోని కురుమపల్లి గ్రామ పంచాయతీలో ఎయిర్ పోర్టు పక్కన డంపింగ్ యార్డ్ నిర్మించారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 301లో గత రెండు నెలల నుంచి రాత్రి వేళల్లో ప్రొక్లైన్‌తో పెద్ద ఎత్తున లారీ టిప్పర్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అక్రమ మట్టి రవాణా తరలిస్తున్నట్లు కుర్మపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య పేర్కొన్నారు.

2వ పేజీలో...

సుకన్య సమృద్ధియోజనతో అనేక ప్రయోజనాలు

10 సంవత్సరాలలోపు పిల్లలు ఈ పథకానికి అర్హులు

15 సంవత్సరాలు డబ్బులు చెల్లించాలి

21 ఏళ్ల కాలపరిమితికి డబ్బులు అందజేత

పథకం మధ్యలో అమ్మాయికి వివాహం చేస్తే డబ్బులు అందించే వెసులుబాటు



## ఆడపిల్లలకు

# ఆర్థిక రక్షణ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆడపిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ఆడ శిశువుల సంరక్షనార్థం సుకన్య సమృద్ధియోజన (ఎస్ఎస్ఎ) పథాకాన్ని 2015 జనవరి 22 దేశంలో ప్రవేశపెట్టారు. కాగా ఈ పథకం భారత ప్రభుత్వ తపాలా శాఖ అధ్వర్యంలో మాత్రమే నడుస్తుంది. ఈ సుకన్య పథకంలో అమ్మాయి పుట్టిన నాటి నుండి 10 సంత్సరాల లోపు అమ్మాయి సహజ సంరక్షణ లేదా న్యాయపరమైన సంరక్షకులు ఇట్టి ఖాతాను ఏ పోస్ట్ ఆఫీసులోనైన పేరు నమోదు చేసుకోవచ్చు.

2 లో..



## మెట్‌పల్లిలో రెచ్చిపోతున్న నీళ్ళ మాఫియా




2 లో..

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్‌లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- నీటి నాణ్యత కరువు
- ఇష్టారీతిన అమ్మకాలు
- కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కుళాయి నీరు తాగడం బంద్ అయింది. జనం ఆరోగ్యం కోసం మినరల్ వాటర్ తాగేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

## మళ్లీ మొదటికి వచ్చిన

# ఆర్ఎఫ్‌సిఎల్ సమస్య

9 లో..

చెక్కులతో రోడ్డెక్కిన బాధితులు

ఖాళీ చెక్కులకు పెట్టిన మూడు నెలల వాయిదా దాటిన వైనం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య మళ్లీ మొదటికి వచ్చింది.



# ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు







మొదటి పేజీ తరువాయి...

ఈ అక్రమ మట్టి తరలింపుపై పలు మార్లు పెద్దపల్లి తహశీల్దార్, పాలకుర్తి తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఖనిజ శాఖ ఎడి, అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా కూత వేటు దూరంలో తహశీల్దార్ కార్యాలయం ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం పట్ల జిల్లాలో పెద్ద ఎత్తున సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మట్టి మాఫియా రోజు రోజుకు పెచ్చు మీరిపోతోందని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో గృహ నిర్మాణాలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు ఏర్పాటు చేయడంతో గృహ అవసరాలకు, వెంచర్ల మట్టి రోడ్ల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అవసరం ఉండటంతో మట్టి వ్యాపారులు ఇదే అదునుగా భావించి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్ట చెప్పడంతో మట్టి వ్యాపారులకు అడ్డు, అదుపు లేకుండా పోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం మైనింగ్ ఎడి వద్ద నుంచి రాయల్టీ అనుమతులు పొంది ఉదయం వేళల్లో పనులు కొనసాగించాలి. వాహనాలకు విధిగా వే బిల్లులు ఉండాలి. కానీ మట్టి దొంగలు రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకు వందలాది లారీలు, ట్రాక్టర్లతో ఎలాంటి వే బిల్లులు, అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ఆదాయం కొల్లగొడుతున్నారని స్పంచ్ మామిడిపల్లి బాపయ్య తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సమన్వయంతోమట్టి మాఫియా వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకొని ప్రొక్లైన్, లారీ టిప్పర్లు సీజ్ చేయాలని కోరారు.



కాగా ఈ విషయంపై వార్త ప్రతినిధి వివరణ కోరగా, మైనిగ్ ఎడి సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం అనుమతులు పొందినప్పటికీ సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ఎలాంటి మట్టి తరలించడం కానీ, ఇసుక తరలించడం కానీ, కార్యక్రమాలు చేపట్టరాదని పేర్కొన్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న అక్రమార్కులపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఎడి సాయినాథ్ తెలిపారు.

# ఆడపిల్లలకు ఆర్థిక రక్షణ

మొదటి పేజీ తరువాయి...

ఒక అమ్మాయికి కేవలం ఒక ఖాతా మాత్రమే తెరవవచ్చును. ఖాతా మొదలు సమయంలో చెల్లించ వలసిన కనీస రుసుము 250 మాత్రమే చెల్లించాలి. ప్రతి నెల 500 నుండి రూ.12500 రూపాయల వరకు చెల్లించవచ్చును. ఉదాహరణకు నెలకు రూ.500 రూపాయల పథకం ఎంచుకుంటే 12 నెలలకు రూ.6000 రూపాయలు ఇలా 15 సంవత్సరాలు డబ్బులు కడితే 90 వేలు డబ్బులు డిపాజిట్ కాగా 6 సంవత్సరాలు ఆ డబ్బులు పోస్టాఫీసులో ఉంటాయి, 15 సంవత్సరాలు డిపాజిట్ డబ్బులు, 90 వేలు, 6 సంవత్సరాలు మిత్తి 1,65,190 లు కలుపుకొని 21 సంవత్సరానికి రూపాయలు 2, 55,190 లు అమ్మాయికి అందజేస్తారు. కాగా ఈ పథకంలో ప్రతి నెల ఎన్ని డబ్బులైన జమ చేసుకునే పథకాన్ని ఎంచు కోవచ్చును ఉదాహరణకు నెలకు 10 వేలు 15 సంవత్సరాలు డబ్బులు కట్టగా 1 లక్ష 80 వేలుకాగా 6 సంవత్సరాలు మిత్తి 33, 03,706 కలుకొని 21 సంవత్సరానికి 51, 03, 706 రూపాయలు అమ్మాయికి అందజేస్తారు.ఒక వేళ ఏ కారణం చేతనైనా వారు ఎంచుకున్న ఖాతకు సంబంధించి కనీస నగదు చెల్లించని యెడల ప్రతి ఆర్థిక సంవత్సరానికి కనీస నగదుతో కలిసి రూ.50 జరిమానా తీసుకుంటారు. ఇట్టి ఖాతాకు ప్రస్తుత వడ్డీ రేటు 7.6 శాతం కాగా ప్రతిమూడు నెలలకొకసారి వడ్డీరేటు భారత ప్రభుత్వంచే సమీక్షించబడి మార్చబడును.ఒకవేళ అమ్మాయి పేరుమీద సుకన్య సమృద్ధి యోజన ప్రారంభిస్తే ఖాతా కాలపరిమితి 21 సంవత్సరాలు ముగిసిన వెంటనే అందజేయడం జరుగుతుంది.ఒకవేళ ఈ సుకన్య పథకం లోని 21 సంవత్సరాల ముందే అమ్మాయికి వివాహం చేస్తే ఈ స్కీమ్ మధ్యలోనే డబ్బులు వివాహానికి అందజేయవచ్చును.ఈ ఖాతా తెరవడానికి అమ్మాయిలకు మాత్రమే అనుమతించగా సామాన్యులు మొదలుకొని ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు ఈ పథకంలో అమ్మాయిలను చేర్పించవచ్చు.ఈ సుకన్య ఖాతా తెరవడానికి సంరక్షకుని మూడు ఫోటోలు,ఆధార్కార్డు,పాన్కార్డు,ఫోటో గుర్తింపు కార్డు చిరునామా,అలాగే అమ్మాయి జనన ధృవీకరణ పత్రం,ఖాతా తెరవవచ్చును.

### ఈ సుకన్య ఖాతాతో అమ్మాయిలకు అనేక ప్రయోజనాలు

### సామల్ల రవీందర్,హెడ్‌పోస్ట్ మాస్టర్ జగిత్యాల



ఈ సుకన్య ఖాతాలో చేరే అమ్మాయిలు పుట్టిననాటి నుండి 10 సంవత్సరాల లోపు వారే అర్హులని,ప్రతినెల రూ.500 నుండి రూ.12500 వరకు పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేయవచ్చునని,పదిహేను సంవత్సరాలు డిపాజిట్ చేయగా 6 సంవత్సరాలు డబ్బు నిలువుంటుందని,మిత్తితో కలిపి 21 సంవత్సరాలకు అమ్మాయికి అందజేస్తామన్నారు. అవసరం అనుకుంటే ఎవరైనా సంవత్సరం డబ్బులు ఒకే సారి డిపాజిట్ చేయవచ్చునని పేర్కొన్నారు.ఎవరైనా 9 సంవత్సరాల అమ్మాయిని ఈ పథకంలో చేర్పిస్తే నిబంధనల ప్రకారం 21 సంవత్సరాలకు కాలపరిమితి ఉన్నందున,మధ్యలో అమ్మాయికి వివాహం చేసినా డబ్బులు అందజేసే వెసులుబాటు ఉన్నదని తెలిపాడు.ఈ పథకంలో చేరాలనుకుంటే వారి వారి ప్రాంతాలలో ఉన్న పోస్టాఫీస్‌లో వివరాలు సంప్రదించవచ్చునని,అవసరం అనుకున్న వారు 9701800690 కు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.

# మెట్‌పల్లిలో రెచ్చిపోతున్న నీళ్ళ మాఫియా

మొదటి పేజీ తరువాయి...

దీంతో వారి అవసరాన్ని అసరగా చేసుకుని గల్లికో వాటర్ ప్లాంట్‌లు వెలిశాయి. గుర్తింపు లేకున్నా మినరల్ పేరిట నీటి డబ్బాలు ఇళ్లకు చేరిపోతున్నాయి. కానీ కనీస నిబంధనలు పాటించని ప్లాంట్ నుంచి సరఫరా చేసే నీరు నాణ్యతగా ఉందో లేదో మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీస నాణ్యత పరిమాణాలను పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న ఆటువైపు చూడటం లేదు. దీంతో మెట్‌పల్లి పట్టణంలోని ప్రతి ఒక్క వార్డులో విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. గల్లిగల్లికి రెండు మూడు వాటర్ ప్లాంట్‌ల చొప్పున మెట్‌పల్లి పట్టణ పరిధిలో దాదాపు 40 నుంచి 50 మధ్య మినరల్ ప్లాంట్లు ఉన్నాయంటే దందా ఎలా నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**అమలు కాని నిబంధనలు...:** ఒక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ముందుగా మున్సిపల్ కార్యాలయంలోని ఏర్పాటుకు కావలసిన అన్ని సౌకర్యాలు చూపించి వారు అనుమతి ఇస్తేనే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి అనే నిబంధన ఉంది. అయినా ఈ నిబంధనలు ఎక్కడ అమలు కావడం లేదు. కనీస అనుమతులు లేకుండా తమకు నచ్చినట్లుగా కెమికల్స్ కలిపివేస్తూ నీళ్ళ వ్యాపారం చేస్తున్నారు. దీంతో కిడ్నీ వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి కారణం అధికారుల నిర్లక్ష్య వైఖరేనని ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇష్టారీతినా రసాయనాలు వినియోగిస్తూ అమ్మకాలు జరుపుతున్న వారిపై చర్యలు చేపట్టి తమ ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై
# రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆయిల్‌ఫామ్ పంటలు సాగు చేసే రైతులు లాభాలు ఆర్జించాలని జిల్లా కలెక్టర్ గురువారం తరిగొప్పుల మండలకేంద్రంలో అన్నారు. ఆయిల్‌ఫామ్‌సాగుచేసిన రైతు మధుసూదన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ ఫామ్ పంటల సాగు అధిక లాభాలను చేకూరుస్తుందని మన దేశంతోపాటు ఇతర దేశాలలో మంచి డిమాండ్ ఉందని ఆయన అన్నారు. జనగామ జిల్లా ఆయిల్‌ఫామ్‌కు అనుకూలమైన ప్రదేశం అని ఈ పంటల సాగువల్ల ఎంతో ప్రయోజనం ఉందన్నారు. మన జిల్లా నాలుగు ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 3వేల ఒక్క ఎకరం సాగుచేసి రాష్ట్రంలో మన జిల్లా 75శాతం లక్ష్యం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ పంట సాగు చేయుటకు రైతులకు అనేక సౌకర్యాలు, సబ్సిడీలు కల్పిస్తు ప్రోత్సహిస్తుందన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్‌ను సాగు చేయాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వచ్చిన సబ్సిడీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోతారం గ్రామంలో జరుగుతున్న కంటివెలుగు క్యాంపును తనిఖీచేశారు. ఈసందర్భంగా వైద్యపరీక్షలకు వచ్చే వారితో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలపరిధిలో ఇంకా వైద్యపరీక్షలకు హాజరుకాని వారిని గుర్తించి వైద్యపరీక్షలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆశ, ఏఎన్ఎం సంబంధిత వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఉద్యానవన శాఖ అధికారిణి కెఆర్.లత, జిల్లా వైద్య రోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్, రైతు మధుసూదన్‌రెడ్డి, రవికాంత్, శశిగౌడ్ పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయ పనులు వేగవంతం చేయాలి

–జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్,మార్చి16,ప్రభాతవార్త:

నూతనంగా చేపట్టిన కలెక్టర్ క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం ఐడిఓసి ప్రాంగణం వెనుక నిర్మిస్తున్న క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్.అండ్.బి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ.8కోట్లతో చేపట్టిన కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వెంట రోడ్డుభవనాల అధికారులు తానేశ్వర్, డిఈ రాజేందర్ ఉన్నారు.

# మోడల్ వైకుంఠధామం
# ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయండి

ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్

గ్రేటర్ మహానగరంలో నిర్మాణం అవుతున్న మోడల్ వైకుంఠ ధామం ప్రారంభోత్సవానికి త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్,పి.ప్రావీణ్యలు అధికారులను ఆదేశించారు.బల్దియా పరిధి 57వ డివిజన్ వాజ్‌పాయ్ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మోడల్ వైకుంఠ ధామం పనులను గురువారం ఇరు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ఫినిషింగ్ పనులతో పాటు గ్రీనరీ పనులను,సి.సి.కెమెరాల ఏర్పాటు, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు సంబంధిత పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.సీ్స కృష్ణారావు, సి.హెచ్.ఓ శ్రీనివాస్ రావు, ఈ.ఈ.లు రాజయ్య, సంజయ్, డి.ఈ.రవికుమార్, ఏ.ఈ హరికుమార్, బల్దియా సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

తుంగతుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:



ఈ నెల 19న సూర్యాపేట మండలం రాయినిగూడెం గ్రామంలో జరుగు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విఎన్ భవనంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కమ్యూనిస్టు ముద్దుబిడ్డ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తెలంగాణ సాయుధ పోరాటంలో 13 సంవత్సరాల వయసులోనే తుపాకీ పట్టి తన సోదరునితో కలిసి ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిందని అన్నారు. ఆమె స్ఫూర్తితో నేటి యువత ముఖ్యంగా మహిళలు ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొనాలని ఈ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వై. విష్ణుమూర్తి, దేవరాజు, ఒరుగంటి అంతయ్య, రాయుళ్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామపంచాయితీలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజల ఆరోగ్యం గురించి కూడా శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు హీరోజీ, డాక్టర్ నాగునాయక్, డాక్టర్ ఉదయ, ప్రణవి, ఆప్తాలమిక్ ఆఫీసర్ నబి పాషా, వైద్య సిబ్బంది సైదమ్మ, సూరి, సోమన్న, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం మూసి నుండి అక్రమంగా ఇసుకను తరలించవద్దు

అర్వపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం మూసి వాగు నుండి అక్రమంగా లారీల్లో ఇసుకను తరలిస్తూ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని రైతులు, కూలీలు, గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక క్వారీల ద్వారా జేసీబీ లతో వందలాది లారీలతో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని, భూగర్భ జలాల అడుగంటి పోవడం, బోర్లు వట్టిపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు, ప్రజలు వాపోయారు. మూసి పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రాస్తారోకో నిర్వహించారు.

## క్రీడలలో రాణించడం అభినందనీయం

తుంగతుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:



నేటి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాల విద్యార్థులు ఖమ్మంలో జరిగిన స్టేట్ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల అభినందించి వారిని సన్మానించారు. మునుముందు క్రీడల్లో ప్రావీణ్యం సాధించి జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేస్‌గౌడ్, దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు బొంకూరి మధు మద్దెల మహేష్, బొజ్జ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ తోటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి


అర్వపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



ఆయిల్‌పామ్ తోటలు సాగు చేసే రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని పతాంజలి ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో కొండాపురం సైదులు సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండాపురం సైదులు, కందుల కోటి, వజ్జే రవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా ఆకారపు రమేష్

తుంగతుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:



తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ఆకారపు రమేష్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈయన మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు ఆకార సుదర్శన్‌కు స్వయానా కుమారుడు ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

అర్వపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని సూర్య నాయక్ తండా గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ లునావత్ స్వాతి రవీందర్‌నాయక్, ఉపసర్పంచ్ లునవత్ సుజాత, సంజీవ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పున్నమ్మ లేనిలోటు తీరనిలోటు

పెన్‌పహాడ్, మార్చి 16, ప్రభాతవార్త:



పున్నమ్మలేని లోటు తీరనిలోటు కుటుంబానికి తీరనిలోటని, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ తూముల ఇంద్రసేనారావు మాతృ మూర్తి తూముల పున్నమ్మ గుండెపోటుతో గురువారం మృతి చెందగా ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా డీసీఎంఎస్ చైర్మన్ ఒట్టె జానయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేస్‌రెడ్డి, బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్‌పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి అనంతరం కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, సర్పంచ్ తూముల శ్వేత, సురేస్‌రావు, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ తదితరులు ఉన్నారు.

## బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించండి: సీపీఎం

పెన్‌పహాడ్, మార్చి 16, ప్రభాతవార్త:




కేంద్రంలో బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని భక్తళాపురం గ్రామంలో భక్తళాపురం, దూప హాడ్, చీదేళ్ల, ధర్మపురం గ్రామాల్లో ఈ నెల 17 నుండి 29 వరకు జరిగే చైతన్య యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సీపీఎం పార్టీ అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని ప్రజలు ప్రజాస్వామ్య కవాదులు లౌకికవాదులు మేధావులు ఈ యాత్రలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు నెమ్మాది అడిమయ్య, బొమ్మిరెడ్డి, గోపిరెడ్డి, పీరయ్య, ఉపసర్పంచ్ గోపాల్‌దాస్, సుజాత, సైదులు, సుమీల, ఉదయశ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరం

తుంగతుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరం లాంటిదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె పాక సాయిబాబా అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం భాగంలో లబ్దిదారులను చేర్పించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల ఉచిత ఆరోగ్య భీమా కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, బీజేపీ నాయకులు కత్తుల నరేష్, బీజేవైఎం నాయకులు నారాయణదాసు, నాగరాజు, బొంకూరి మధు, నవీన్‌తో పాటు కార్యకర్తలు హాజరయ్యారు.



# బృహత్ ప్రణాళిక ప్రకారం...

**- వేములవాడ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టాలి**

**- వారం రోజుల్లో జంక్షన్‌ల అభివృద్ధి పూర్తి చేయాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

*సిరిసిల్ల బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త :*

బృహత్ ప్రణాళిక ప్రకారం వేములవాడ ఆలయ అద్యాత్మికత ఉట్టిపడేలా ఆలయ అభివృద్ధి, విస్తరణ, సుందరీకణ పనులను త్వరిగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, మిషన్ భగీరథ ఇంజనీర్లు, ప్రజారోగ్య విభాగం ఇంజనీర్లు, విటిడిఏ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ ఆవరణలో శివార్చన స్టేజీ, బద్ది పోచమ్మ గుడి ప్రహరీ, బోనాల మండపం, దర్మ గుండం అభివృద్ధి, రోడ్ల విస్తరణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గురడి చెరువు, బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులను టూరిజం అధికారులతో కలిసి చేపట్టాలన్నారు.

ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి రోజు వారి పురోగతిని తెలుపాలని పెర్కొన్నారు. నాంపల్లి గుట్టపై దర్మ గుండం అభివృద్ధి చేసి గుట్ట పై రాక్ లైటింగ్ ఏర్పాటు చేయలన్నారు. మూలవాగు బండ్ పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేసి సుందరీకరణ పనులు చేపట్టేందుకు వీలుగా మున్సిపాలిటీకి అప్పగించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణంలో జంక్షన్‌ల అభివృద్ధి పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్ట్రీట్ వెండర్ మార్కెటింగ్ పనులను గ్రౌండింగ్ చేయలన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను సాద్యమైనంత త్వరగా పూర్తి చేయలన్నారు. డాక్టర్ సినారె కళా మందిరం నిర్మాణ పనులకు సంబందించి వారం రోజుల్లో టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంబించాలని తెలిపారు. ఏప్రిల్ 14లోగా మోడల్ స్కూల్ బిల్డింగ్ పనులను ప్రారంబానికి సిద్దం చేయాలని, లైబ్రరీ, వేద పాఠశాల నిర్మాణ పనులను ప్రారంబించాలని తెలిపారు. ఎప్ఎస్‌టిపి నిర్మాణ పనులను త్వరిగతిన ప్రారంబించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఆర్‌డిఓ పవన్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ శ్యాంసుందర్, పంచాయితీ ఈఈ సూర్య ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ అన్సారీ, తహసీల్దార్ రాజు, విటిడిఏ సెక్రటరీ భుజంగరావు, ఎస్టేట్ అధికారి సత్యనారాయణ, ప్రజారోగ్య విబాగం ఇంజనీర్లు, టెంపుల్ అధికారులు పాల్గొన్నారు.

## పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు

*నల్లగొండ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త*



పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నవచేతన బుక్ హౌస్ ప్రదర్శనను సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ట్రాఫిక్ సిఐ శ్రీనుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకాలను పరిశీలించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువతలో చదివే అలవాటు కొరవడుతుందని పేర్కొన్నారు. పఠనాన్ని ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలని కోరారు. నవచేతన మొబైల్ వ్యాన్‌లో యువతకు కావాల్సిన అన్ని సాహిత్యాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందు తుంద న్నారు. నవచేతన బుక్ హౌస్ నల్లగొండలో 10 రోజుల పాటు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రావణ్‌కుమార్ యాదవ్, ప్రముఖ కవి మునసు వెంకన్న, వ్యాన్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా యాదయ్య, దున్న ప్రేమ్‌కుమార్, కృష్ణ,

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

*చిట్యాల రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

అంగన్‌వాడీల్లోని చిన్నారులకు పోషకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అందుతుందని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని మూడేళ్ల చిన్నారులకు గురువారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. మూడేళ్ల నుండి అంగన్ వాడీలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలన్నారు. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. పిల్లలకు విద్యతో పాటు ఉన్నత విలువలు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, కవిత, గీత, ఆయాలు మమత, అనసూయ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## బండ పెద్ద కిష్టయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ పెద్ద కిష్టయ్య అనారోగ్యంతో భాదపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ గ్రామంలోని కిష్టయ్య నివాసానికి పార్టీ నాయకులతో వెళ్లి పార్ధివదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం ఎ ంతో కృషి చేశారని, అటువంటి వ్యక్తి మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. కిష్టయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, ఉపాధ్యక్షుడు అన్నెబోయిన రమేష్, కోశాధికారి బండ లింగస్వామి, వార్డు సభ్యులు అంబాల ప్రవీణ్, నాయకులు కాసర్ల నర్సింహా, అన్నెబోయిన కృష్ణ, రెడపాక యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నమ్ముల కిరణ్, దొంతరబోయిన శ్రీకాకంత్, మిద్దెల మధుసూదన్, దోర్నాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## నేర నియంత్రణలో సిసి టివిల పాత్ర కీలకం


*నల్లగొండ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త*



జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి ఆధ్వర్యంలో రైస్ మిల్ అసోసియేషన్ యాజమాన్యం వారు మిర్యాల గూడ పట్టణ సేఫ్టీ, సెక్యూరిటీలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 5 లక్షల చెక్కును విరాళంగా జిల్లా ఎస్పీ అపూర్వరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాను నేరరహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు పోలీసులు కృషి చేస్తున్నారన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సిసి కెమెరాల పాత్ర కీలకం కానుందన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో, పట్టణంలో, ప్రధాన కూడళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజా రక్షణ, శ్రేయస్సు కోసం పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపార సముదాయాలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ రాఘవేందర్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు కుశలయ్య, రమేష్, లింగయ్య, బాబీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పలకలు, మిఠాయిలు పంపిణీ

*చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త*




మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ కుమారుడు శివేంద్ర పుట్టిన రోజు సందర్భంగా ముత్యాలమ్మగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు పలకలు, బలపాలు, మిఠాయిలను అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసి చెక్కు పంపిణీ

*మర్రిగూడ, మార్చి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఊరె భూపతయ్యకు గురువారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ. 2 లక్షల విలువ చేసే ఎల్‌వోసిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ఎల్లవేళలా పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు జిల్లా కమిటీ సభ్యులు లపంగి నర్సింహా, మాజీ సర్పంచ్ ఎడ్ల నర్సింహా తదితరులు ఉన్నారు.



## లైంగిక వేధింపులకు గురి చేసిన వ్యక్తి రిమాండ్

*శాలిగౌరారం, మార్చి 16 ప్రభాతవార్త*

వివాహితను లైంగికంగా వేధించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపిన సంఘటన మండలంలోని రామానుజపురంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వేల్పుల వెకన్న అదే గ్రామానికి చెందిన వివాహిత గేదెలు కాస్తుండగా ఆమెను తన లైంగిక వాంఛ తీర్చాలని వేధింపులకు గురి చేశారు. తరచూ ఆమెను వేధించడంతో భాదితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసింది. భాదితురాలి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఉప్పల సతీష్ తెలిపారు.

జగిత్యాల వార్త

## జిల్లా బిజెవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక తహశీల్ చౌరస్తాలో బిజెవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెవైఎం అధ్యక్షులు రెంటం జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువకుల జీవితాలను నాశనం చేసే విధంగానే టిఎస్‌పిఎస్సీ లీకేజ్ జరిగిందని, నిరుద్యోగ యువతకు అండగా ఉంటున్న బిజెవైఎం నాయకులైన రాష్ట్ర అధ్యక్షులు భానుప్రకాష్‌ను, బిజెవైఎం నాయకులను అప్రజాస్వామ్యంగా జైలుకు పంపడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాక ఈ యొక్క లీకేజ్‌కి పాల్పడిందని, వెంటనే టిఎస్‌టిఎస్సీ చైర్మన్‌ను తొలగించాలని, ఎవరైతే లీకేజికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి మంచి రాజేష్, జిల్లా ఉపాధ్యాక్షులు మెరుగు ఉమేష్, కోశాధికారి రంజిత్‌రెడ్డి, కార్యదర్శి సాడిగె మహేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రుద్ర విఘ్నేష్, మండల అధ్యక్షులు రవితేజ, శ్రీనివాస్, ప్రమోద్, రాజు, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి జెఎన్టీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిమ్మత్‌రావుపేట గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధులలో అంతా శుభ్రం చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రోగ్రామ్ అధికారులు ప్రవీణ్‌కుమార్, సంగీత, హిమ్మత్ రావుపేట సర్పంచ్ కృష్ణరావు, తిమ్మయ్యపల్లి సర్పంచ్ రాధగౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో రత్నాపూర్ వాసి మృతి

రామగిరి, మార్చి16, ప్రభాతవార్త



మండలంలోని రత్నాపూర్ గ్రామం కు చెందిన కలికోట శ్రీనివాస్(35) చెన్నైలో మృతి చెందిన ఘనట లేటుగా తెలిసింది. వివరాల్లోకి వేళ్ళితే మండలం లోని రత్నాపూర్ నివాసి చైన్నైలో ఎలక్ట్రిషన్‌గా పని చేస్తు న్నాడు. గత ఆదివారం సొంత గ్రామంకు రావడానికి బయలుదేరాడని తెలిసింది. ఈక్రమంలో ఆదివారం రాత్రి చెన్నై రైల్వేస్టేషన్‌కు దగ్గరలో మృతి దేహం పడిఉన్నట్లు గమనించిన అక్కడి పోలీసులు ఇచ్చిన సమాచారంతో కుటుంబ సభ్యులు బుధవారం రాత్రి అక్కడి వెళ్ళారు. కాగా మృతునికి భార్య సువర్ణ, ఇద్దరు కుమారుడు అక్షిత్(3), మోక్షిత్(2) ఒక కూతురు(1) ఉంది. దీంతో వారి ఇంట్లో విషాదచాయలు అలుకున్నాయి.

# బలిదానాలతో రాష్ట్రం వస్తే పేపర్ లీకేజీలతో బాధలు తప్పడం లేదు

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**టిఎస్‌పిఎస్సీ బోర్డు చైర్మన్ బి.జనార్ధన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి**

**జగిత్యాల డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని డిసిసి జిల్లా అధ్య క్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గొల్ల పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి ఆధ్య ర్యంలో టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజి ఘట నపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నిరసన వ్యక్తం చేస్తూ, రోడ్డుపై బైఠాయించి ముఖ్య మంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత బలిదానాలు చేసుకుంటే ఈ పేపర్ లీకేజి చాలా దౌర్భా గ్యకరం, నిరుద్యోగ యువత అనేక ఇబ్బం దులు పడుతూ ఉద్యోగాల సాధనకోసం వేల రూపాయల ఖర్చుచేసి సిద్ధం అవుతుంటే, మరోవైపు పేపర్ లీకేజిలు చేస్తూ తీవ్ర ఆందో ళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి రాత్రి, పగలు చదివిన పేద మధ్య తరగతి నిరుద్యోగుల పాలిట కేసిఆర్ పాలనా శాపం అయిందని, ఎనభై శాతం బలహీన వర్గాలకు చెందిన వారు ఉద్యోగాల కోసం చూస్తుంటే పేపర్ లీకేజిపై నోరుమెదపడం లేదని, ఈ సంఘ టనకు నైతిక భాద్యత వహిస్తూ టియస్‌పిఎస్సీ బోర్డు చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి, బోర్డును ప్రక్షాలన చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో జరిగే పరీక్షలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారద ర్శకంగా జరిపే విధంగా రాష్ట్ర ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకో వాలని, లేని పక్షంలో తీవ్ర ఆందోళనలు చేస్తామని హెచ్చ రించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు రేవెల్ల సత్యం గౌడ్, సరసాని తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ ఉప సర్పంచ్‌లు కొండ వెంకటేష్ గౌడ్, హరి, కిరణ్, శ్రీధర్, సీనియర్ నాయకులు రాపెల్లి గంగన్న, రాజా రావు, రామగౌడ్, రామ్ మోహన్‌రెడ్డి, కొము రయ్య, గంగాధర్, రమేష్, విజయ్, సత్త య్య, దిలీప్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నేరళ్ల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంకటి శేఖర్, తిరుపతి, శేఖర్, సూరందర్ కుమార్, సుదర్శన్, పాల్గొన్నారు.

# పౌర హక్కుల నేతపై హత్యాయత్నంను ఖండిస్తున్నాం

**నిందితులందరినీ వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి**

**కుట్రదారులు ఎవరైనా, ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించాలి**

**ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు ఏకం కావాలి**

**టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి**

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో బుధవారం రాత్రి ప్రశ్నించే గొంతుక, పౌర హక్కుల నేత పోగుల రాజేశంపై జరిగిన హత్యాయత్నం దాడిని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి ఖండించారు. గురు వారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఈ హత్యా యత్నం దాడికి పాల్పడ్డ వ్యక్తితో పాటు అతని వెనుక ఉన్న రాజీకయ శక్తులపైన కూడా పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకో వాలన్నారు. వెంటనే నింది తుడిని, అతన్ని ప్రోత్సహించిన వారిని, ఈకుట్ర వెనుక దాగి ఉన్న రాజకీయ శక్తులను వెలికితీసి వారందరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తర లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులకు, హత్యాయత్నాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. పోగుల రాజేశంకు, అతని కుటుంబానికి తగిన న్యాయం, రక్షణ కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వా నిది, పోలీసు లది. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధు లదేనని, ఆయన పేర్కొన్నారు. ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, ప్రతిపక్ష పార్టీలన్ని కలిసి ఈదాడిని ఖండిచాలని పిలుపు నిచ్చారు. అందరూ ఏకమై ఈ దాడిపట్ల నిరసన తెలుపుతూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని చుక్క గంగారెడ్డి పిలుపునిచ్చారు.

## మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**- ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుందని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనారీ ట నాయకుడు ముజీబ్ బిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు ఇంతవరకు రిజర్వేషన్ కల్పించలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడి ్డ ఉన్న సమయంలో ముస్లింలకు ఎన్నో రాయితీలు, సంక్షేమ పథకాలను అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిది ఇనుముల సతీష్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్ పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, కాం గ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టుకున్న పోలీసులు

**- 25క్వింటాళ్ల బియ్యంతో పాటు వాహనం సీజ్**

మంథని రూరల్- ప్రభాతవార్త



మంథని మండలం నాగారం గ్రామ శివారులో గురు ారం తెల్లవారు జామున అక్ర మంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంథని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం ఎస్సై వెంకటేశ్వర్, ఎఎస్సై మల్లయ్య సిబ్బందితో పాటు నాగారం గ్రామ శివారులో పె ట్రోలింగ్ చేస్తుండగా టిఎస్ 36 టి 1182 నంబర్‌గల ఆటోట్రాలీ అనుమాన స్పదంగా కనిపించ టంతో తనఖీ చేయగా దానిలో దాదాపు 25క్వింటాళ్ల రేషన్‌బియ్యం ఉండటంతో డ్రైవర్ భోగి సర్వేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ను విచారించగా మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి ప్రాంతంలో ప్రజలవద్ద నుండ రేషన్‌బియ్యాన్ని రూ.10కిలో చొప్పున కొనుగోలు చేసి మహారాష్ట్రలో విక్రయిస్తున్నట్లు తెలిపాడని వారు తెలిపారు. కాగా రేషన్‌బియ్యం అక్రమంగా రవాణా చేసే వ్యక్తి మంథనికి చెందిన రాచర్ల రమేశ్ అని తాను అతని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు వారు తెలిపారు. రాచర్ల రమేశ్, సర్వేష్ ఇద్దరు వ్యక్తులు అక్రమంగా రేషన్‌బియ్యాన్ని మహారాష్ట్రకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని పోలీసులు తెలిపారు. వీరిపైన కేసునమోదుచేసి దర్యప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా రుద్ర శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని కోరుట్ల రాష్ట్ర పద్మశాలి సంఘ సభ్యులు, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి మల్లాపూర్ మండల అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం పంపిణీ చేసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేకల సతీష్, మోర సతీష్, మార్త శివకుమార్, మచ్చ వెంకటరమణ, అడ్లగట్ట నరేష్, మార్త సతీష్‌కుమార్, సాదుల ప్రకాష్, బోగ శ్రీను, నాగరాజు, అమన్, మహిళలు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఒ వినోద్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని సంకల్ప జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని గురువారం ఆర్డీఒ వినోద్‌కుమార్ తనిఖీ చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతున్న తీరును, నిఘా నేత్రాల ఏర్పాటు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రం కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల హాజరు వివరాలు, విద్యార్థుల కొరకై ఏర్పాటు చేసిన వసతుల గురించి ఆర్డీఒకు వివరించారు.

# శివారు పోలాల్లో పంపుసెట్టు స్టార్టరు వైర్లు చోరి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణ శివారులోని శ్రీపాదకాలని సమీపంలో మహావాది విజయ్‌కుమార్, మహావాది సతీష్‌కుమార్ లకు చెందిన వ్యవసాయ పోలానికి ఉపయోగించే పంపుసెట్టు, స్టార్టరు, వైర్లను బుధవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు పోలంలోని పంపుసెట్టుతో పాటు స్టార్టర్ 50మీటర్ల వైరును దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు భాదితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవలి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# టిపిఎస్‌ఎస్ నిర్వహించిన అన్ని పరీక్షలను, కమీషన్‌ను రద్దు చేయాలి

## -కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

టిపిఎస్‌ఎస్ నిర్వహించిన అన్ని పరీక్షలను, కమీషన్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిపిఎస్‌సి కమీషన్ టిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలతో కుమ్మక్కై, నిరుద్యోగులు, ఉదో య గార్థుల జీవితాలతో చెలగాటం ఆడు తున్నాయని పేపర్ లీకేజి వ్యవహారంలోకూడా ఆధికార పార్టీ పెద్దల హస్తం ఉండే ఆవకాశం మెండుగా ఉందని ఈ వ్యవహారం కేవలం



ప్రవీణ్‌తో జరిగింది కాదని అతనికి ప్రభుత్వ, కమీషన్ పెద్దల మద్దతు ఉందని ఇదంతా తెర వెనుక నాటకంలా ఉందని ఎద్దేవా చేశారు. ఇట్టి లీకేజి వ్యవహారం వల్ల గ్రూప్-1 అభ్యర్థులు కూడా అయోమయంలో పడ్డారాని అనేక మంది గ్రూప్ 1 పేపర్ కూడా లీక్ అయిందనే అనుమానం వ్యక్తం చేయడంతో గ్రూప్ 1 పరీక్షను కూడా రద్దు చేయాలని, ప్రస్తుత టిపిఎస్‌సి కమీషన్‌ను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేయాల న్నారు. రాబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ ఆధికా రంలోకి రాగానే మొదటి సం.లో 2 లక్షల ఉద్యోగాలు పూర్తి పారదర్శకంగా ఇవ్వటానికి కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందని నిరుద్యోగులు, ఉద్యోగార్థులు ఇట్టి విషయాన్ని గమనించి పార్టీకి మద్దతుగా ఉండాలని కోరారు.

# జర్నలిస్ట్‌పై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణన

## -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్


మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



జర్నలిస్ట్ వేణురావుపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణ అని ఇట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజాగొంతుకలైన జర్నలిస్టలపై దాడి హేయమైన చర్య అని దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే ఆరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త




మంథని డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చెక్కులను అందించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. వీటిలో మంథని మండలానికి చెందిన 40మందికి, ముత్తారం మండలానికి చెందిన 5గురికి, రామగిరి మండలానికి చెందిన 18 మందికి పాలకుర్తి మండలానికి చెందిన 10మంది లబ్దిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిది ఇనుముల సతీష్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, కాం గ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సమయసూచి కాలెండర్ అవిష్కరణ

మంథని - ప్రభాతవార్త

ముస్లిం పవిత్రమాసమైన రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో వారికి ఉపయోగ పడే సమయసూచిని గురువారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు అవిష్కరించారు. పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రంజాన్ సమయసూచిన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవి త్రమైన రంజాన్ మాసంలో ముస్లింలకు ఈ సమయసూచి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో లయన్స్‌క్లబ్ సేవలను విస్తరింపజేయాలి

## -లయన్స్‌క్లబ్ గవర్నర్ నారాయణరెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



గ్రామాల్లో లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తరింపజేయాలని లయన్స్‌క్లబ్ గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయం ఆవరణలో నిర్వహించిన క్లబ్ సమావేశంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడమే లయన్స్‌క్లబ్ ప్రధాన లక్ష్యమని, గ్రామ గ్రామాన లయన్స్‌క్లబ్ సేవలను తప్పని సరిగా అందించాలని కోరరాడు. మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రిజియన్ చైర్‌పర్సన్ ఉషాకిరణ్, జోనల్ చైర్‌పర్సన్ గంగాజీవన్, అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి రఫీ, మాజీ అధ్యక్షుడు శివ శ్రీనివాస్, రుద్ర రాంప్రసాద్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరటికోళ్ల పెంపకంతో మహిళల్లో ఆర్థిక పరిపుష్టి

## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



పెరటికోళ్ల పెంపకం ద్వార మహిళలు ఆర్థికంగా అభివృద్ది చెందుతారని మహిళలు ఆర్థికంగా అభివృద్ది చెందటానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నివిధాలుగా సహాకారం అందిస్తున్నాడని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో మహిళలకు పెరటికోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగుతే ఆ కుటుంబం ఎంతో బాగుంటుందన్నారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదగటానికి అన్నివిధాలుగా సహాకరిస్తుందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో పుట్టలింగమ్మ ట్రస్టు ద్వార అనేకమందికి పెరటికోళ్లను పంపిణీ చేయటం జరిగిందన్నారు. పెరటికోళ్ల గుడ్లకు మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళలు ఈ అవకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమతల శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పశుసంవర్థక శాఖ అధికారులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతమైనా సమాజం కోసం అందరూ కృషి చేయాలి

-పల్లె పల్లెకు ప్రతిమ వైద్య సేవలు
-మామిడిపల్లిలో మెగా ఉచిత వైద్య శిబిరం
-పేద విద్యార్థినికి ఆర్థిక సాయం
-డాక్టర్ చెన్నమనేని వికాస్

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆరోగ్యవంతమైనా సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థల నిర్వహకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ నగునూర్ కరీంనగర్ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ చెన్నమనేని వికాస్–దీపా దంపతులు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ ద్వారా పల్లెలోని ప్రతి గడప గడపకు వైద్య సేవలందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఇప్పటికే కోనరావుపేట మండలంలో ఉచితంగా రెండు అంబులెన్స్‌లను అందజేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ, ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రజల సైతం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.మద్యం,దుమపానం, అంబారి వంటి చెడు వ్యసనాల వల్ల కాన్సర్ బారిన పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పల్లెల్లో ఇలాంటి వ్యాధులకు అధికంగా గురిఅవుతున్నారని అన్నారు. ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తిస్తే, వ్యాధి నయం చేసేందుకు వీలుంటుందన్నారు. అందరి భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి మరువలేనిదనీ కొనియాడారు. అదేవిధంగా మహిళ సాధికారత కోరకు ప్రతిమ ఫౌండేషన్ పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలకు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కుట్టు మిషన్‌లు అందజేయడంతో పాటు స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. యవత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ధర్మారం గ్రామానికి చెందిన పొట్లపల్లి అశ్రిత బీటెక్ చదువు కోసం అకాడమి ఫీజ్ కోసం రూ.25 వేల చెక్కును అందజేశామన్నారు. ఈ శిబిరంలో 683 మందికి వైద్య సేవలందించడంలో బాగంగా సాధారణ జబ్బులు, రక్త పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, గుండెఎ సంబందిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. 342 మందికి పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్యరథం ద్వారా అందించారు. 55 మందిని తదుపరి వైద్యపరీక్షల నిమిత్తం ప్రతిమ ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా వికాస్–దీపా దంపతులకు స్థానికులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత,ఉపసర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బడుగు లక్ష్మన్, నాయకులు పురుషోత్తం రావు, అశోక్‌రావు, కృష్ణస్వామి, గోపాడి సురేందర్‌రావు, మిర్యాల్‌కర్ బాలాజీ, స్థానికులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మద్దతుగా గురువారం ఢిల్లీ వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.వారి వెంట జగిత్యాల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీమాన్

తొర్రూరు రూరల్,మార్చి 16, ప్రభాతవార్త

తొర్రూరు పట్టణానికి చెందిన పూసల శ్రీమాన్ పాలకుర్తి నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు అస్వస్థత

తంగళపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :





తంగళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బుదవారం రాత్రి బోజనం చేసిన 30 మంది విద్యార్థినీలకు గురువారం ఉదయం వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో వాంతులు, విరేచనాలకు గురైన విద్యార్థినీలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సుమారు పదిహేను మంది వరకు విద్యార్థినీలు అస్వస్థతకు లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎబివిపి, కాంగ్రెస్ నాయకులు గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల ముందు ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తోన్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## సిఎం రిలిఫ్‌పండ్ చెక్కుల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని గాంధి నగర్ 17వార్డులో వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ సిఎం రిలిప్ పండ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు అంద జేశారు.పోకల రాజ్య లక్ష్మికి 30వేల చెక్కును అందజేశారు.ఈ సంద´ర్భంగా నీరజ మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో నిదులను వెంటనే విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

-ట్రాక్టర్ ఓనర్,డ్రైవర్ పై కేసు నమోదు
-తహసీల్దార్ ఎదుట బైండోవర్

కోనరావుపేట,ప్రభాతవార్త



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.గురువారం కోనరావుపేట మండలం మామి డిపల్లి గ్రామంలోని మూలవాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న టీఎస్ 19టీ0645 నెంబర్ గల ట్రాక్టర్‌ను పట్టుకోని స్టేషన్‌కు తరలించామన్నారు. ట్రాక్టర్ యజమాని బెదిరే కుమార్,డ్రైవర్ సరుగు అనిల్‌ల పై కేసు నమోదు చేసి, తహసీల్దార్ నరేందర్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. మూలవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లఘించి ఇసుకను రవాణా చేస్తే, ట్రాక్టర్ జప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.




## కందేపి రాణి ప్రసాద్‌కు ఉగాది జాతీయ పురస్కారం

సిరిసిల్ల టౌన్, మార్చి 16, ప్రభాతవార్త :



బాల సాహిత్యంలో పిల్లల స్కూళ్ల సమస్యల పట్ల విశేష సేవలందించిన డాక్టర్ కందేపి రాణి ప్రసాద్‌కు ఉగాది జాతీయ పురస్కారానికి ఎంపిక య్యారు. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య, ఇండో ఏషియన్ అకాడ మీలు సంయుక్తంగా ఈ నెల 19న తేదిన బెంగుళూరులోని ఇండో ఏషియాన్ అకాడమీ ఆవరణలో ఉగాది జాతీయ పురస్కారాలను అందించనున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైనట్లు డాక్టర్ రాణి ప్రసాద్‌కు ఆహ్వానం పింపించారు. రాణి ప్రసాద్ తొలిసారిగా ర్యాంకుల హోరులో నలిగిపోతున్న పిల్లల సమస్యలను రాసిన పూలతోట పుస్తకాన్ని పురస్కారానికి ఎంపికయింది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఈ నెల 19న జరుగునున్న వేడుకల్లో రాణి ప్రసాద్ ఈ జాతీయ పురస్కారాన్ని అందుకోనున్నారు. రాణి ప్రసాద్ ఇప్పటి వరకు బాల సాహిత్యంలో 50 పుస్తకాలు రాసి ఎన్నో వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు. ఉగాది పురస్కారానికి రాణి ప్రసాద్ ఎంపిక కావడం పట్ల పలువురు సాహితి వేత్తలు అభినందనలు తెలిపారు.

## పల్లెలను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత

కోనరావుపేట,ప్రభాతవార్త



పల్లెలను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యతగా పని చేయాలని ఎంపీపీ చంద్రయ్య అన్నారు.గురువారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ) మూడు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి,మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పాలనలో ప్రతి పల్లెలో పరిశుభ్రత,పచ్చదనంతో పచ్చదనంతో ఉన్నాయని అన్నారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వం ట్రాక్టర్ మంజూరు చేయడంతో తడి,పోడి చెత్త సేకరించి,డపింగ్ యార్డ్‌కు తరలిస్తుందన్నారు. తడి,పోడి చెత్తతో ఎరువులను తయారు చేసి, గ్రామ పంచాయతీలకు వనరులను సమకూర్చుకుంటున్నారని అన్నారు. పల్లెల్లో పరిశుభ్రత బాసిల్లలంటే ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. దానికి ఈ మూడు రోజుల శిక్షణ శిబిరం ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ,ఎంపీవో రాజు,ఎపీవో శ్రీనివాస్,ట్రైనర్స్ ప్రదీప్,సురేష్, ఎంపీటీసీలు చారీ, లక్ష్మి, సర్పంచ్ అనుపాటి భారతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున ప్రజలు ఆయుష్మాన్ భారత్ యోజన నమోదు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ ముదిగంటి రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్‌కి పెద్ద ఎత్తున మహిళలు తరలివస్తూ ఆయుష్మాన్ భారత్ యోజన నమోదులో భాగస్వాములు కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఢిల్లీ నుండి గల్లీ దాకా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా బిజెపి నాయకులు కార్యకర్తలు పనిచేయాలని కోరారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకునే విధంగా 1350 రకాల రోగాలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం కల్పిస్తున్నారు.దీన్ని ప్రజలు మహిళలు వెంటనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఓ బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,సీనియర్ నాయకులు ఎసీఎస్ రాజు,లక్ష్మారెడ్డి,బడే శంకర్,బిట్టు,కూర్మచలం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# నీలగిరి చెట్లు నరికివేత

**- అటవీ భూమిలో చెట్లు నరికి వేసి వ్యక్తులు**

**- భూమి కబ్జాకు యత్నం - చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు**





**కోనరావుపేట,ప్రభాతవార్త:** అటవీ భూమిని కబ్జా చేసుకునేందుకు కొందరు వ్యక్తులు యత్నిస్తున్నారు. అందులో భాగంగానే ఆ భూమిలో ఉన్న నీలగిరి చెట్లను నరికివేస్తున్నారు. ఇదంతా మరిమడ్ల-నిమ్మపల్లి గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి పక్కనే చెట్లు నరికివేస్తున్నప్పటికి అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి సమీపంలోని ఆజ్మీరా తండా ప్రాంతంలోని అటవీభూమిలో ఉన్న ఎకరాల్లో నీలగిరి చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు రోజు పదుల సంఖ్యలో నరికివేస్తున్నారు.కొన్నేళ్ల క్రితం ఈ భూమిలో కొందరు వ్యక్తులు కబ్జా చేసుకోని పంటల సాగు చేసేందుకు ప్రయత్నం చేస్తుండగా, అప్పటి అటవీశాఖ అధికారులు వారిని అడ్డుకోని, ఆ భూమిలో నీలగిరి చెట్ల మొక్కలను నాటారు. అవికాస్త ఇప్పుడు ఏపుగా పెరిగాయి. కాగా తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు మొగ్గు చూపడంతో, తిరిగి కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసుకునేందుకు యత్నంలో భాగంగానే అడ్డుగా ఉన్న నీలగిరి చెట్లను నరికివేస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వందల సంఖ్యలో ఉన్న నీలగిరి చెట్లు ఉండగా, అధికారులకు అనుమానం రాకుండా రోజు పదుల సంఖ్యలో చెట్లను నరికివేస్తున్నారు. కాగా ఇదంతా అధికారుల కళ్ల ఎదుట జరుగుతున్నప్పటికి చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అటవీ భూమి అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

# మన ఊరు మన బడి పెండింగ్ పనులను నెలఖరులో పూర్తి చేయాలి

**- కంటి వెలుగు కారక్రమాన్ని ప్రజలంత సద్వినియోగం చేసుకునేల చూడాలి**

**- జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధికారులకు సూచించారు.గురువారం జిల్లా ప్రజాపరిషత్ కార్యలయంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో రెండవిడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామలలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి కంటి వెలుగు పరీక్షలు నిర్వహిస్తున్నందున అర్హులందరు సద్వినియెగం చేసుకోవాలని అన్నారు.
హరిత హారంలో నాటిన మొక్కల సంరక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలని వెసవి కాలంలో నీటి చెట్లలకు పోయాలని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు.జిల్లా అభివృద్ధి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాలను ప్రజల్లోకి తీసుకోక వెళ్లాలని అన్నారు.జిల్లాలోని పాడి అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్న దృష్ట్య పాడిగేదల యూనిట్ల అర్హులందరికి మంజూరు చేయాలన్నారు. వేసవికాలంలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ అధికారులు కృషి చేయాలన్నారు. మిని ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపనకు ప్రభుత్వం 35శాతం రాయితీ ఇస్తుందన్నారు. వ్యవసాయ సాంప్రదాయ పద్ధతుల నుంచి బయటపడుతూ పంట మార్పిడిపై దృష్టి సారించి వ్యవసాయ అనుబంద రంగాలు ఫుడ్ పాసెసింగ్ యూనిట్ల స్థాపనపై దృష్టి సారించాలన్నారు. మిని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీలూ అందిస్తున్నందున అవకాశాలను అందిపుచ్చుకొని అర్థిక స్వావలంబన సాధించాలన్నారు.దళిత బందు పథకం ద్వారా దళితుల జీవితాల్లో అబివృద్ధి వెలుగులు నింపేల భారీ అర్థిక సహాయం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిద్దం వేణు, జడ్పిటిసి కత్తెరపాక ఉమ, చీటి లక్ష్మణ్ రావు, మంజుల మీనయ్య, నాగం కుమార్, మ్యాకల రవి, తదితరలు పాల్గొన్నారు.


# ప్రజల జీవితాలతో చెలగటమా..?

**- ఎందుకు స్మశాన వాటికలో చెత్త డంపు చేస్తున్నారు..?**

**- మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నాయకులు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కొత్తపల్లి స్మశాన వాటికలో ఉన్న పెద్ద బొందను పూడ్చుడానికి మున్సిపాలిటీ పరిధీలోని 30 వార్డులలోని తడిచెత్త, పొడి చెత్తను మలిన పదార్థాలను మున్సిపాలిటీ ట్రాక్టర్ల ద్వారా, వ్యాన్‌ల ద్వారా తీసుకుని వచ్చి డంప్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ చెత్తలో హస్పటల్ లోని కాలం చెల్లిన మందులను వ్యర్థ పదార్థాలను ఇక్కడనే వేస్తున్నారని కాలం చెల్లిన మందులను ఊరుకు సుమారుగా ఐదో కిలోమీటర్ల దూరంలో వేయవలసి ఉండగా ఇక్కడనే వేయడం వలన చుట్టూ ఉన్న ప్రజలకు శ్వాస కోశ వ్యాధీ వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా స్మశాన వాటికలో వ్యర్థ పదార్థాలను వేయడం వలన దుర్గంధం వెదజల్లి దుర్వాసన లేవడం వలన చుట్టూ ఉన్న ప్రజలు రోగాల పాలవుతున్నారని అన్నారు. ఇట్టి బొందను మొరంతో కానీ ఇసుకతో కానీ పూడ్చవలసి ఉండగా ఇలా వ్యర్థ పదార్థలు చెత్తతో పూడ్చడం వలన రాబోయే వర్షకాలంలో బొందలోకి నీరు కిందకి దిగి ప్రజల ఇండ్లలోని బావులలోకి, సంపులలోకి చేరడం వలన దినచర్యలో భాగంగా ప్రజలు ఆ నీటిని వాడటం వలన తీవ్రమైన అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీ చెత్తను, వ్యర్థ పదార్థాలను ఊరు అవతల డంప్ పడవేయవలసి ఉండగా ఇక్కడనే వేయడం ఏంటి అని ప్రశ్నించారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఇట్టి బొందను పూడ్చడానికి 30 లక్షల రూపాయలు మున్సిపాలిటీ నిధుల ద్వారా కేటాయించినట్లు తెలిసిందని వారు ఆరోపించారు. బొందను నాణ్యమైన మొరంతో పూడ్చవలసి ఉండగా ఇలా మున్సిపాలిటీ పరిధీలోని 30 వార్డులలోని తడిచెత్త, పొడి చెత్తతో వ్యర్థ పదార్థాలతో పాలకవర్గం మున్సిపాలిటీలోని ట్రాక్టర్లతో, మిని వ్యాన్ ద్వారా పూడ్చివేసి 30 లక్షల రూపాయలను స్వాహ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా స్మశాన వాటికలోని బొందలో వ్యర్థ పదార్థాలను, చెత్తను వేయడం ఆపాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూమి నుండి స్మశాన వాటిక కోసం కేటాయించిన భూమిని కూడా కొందరు వ్యక్తులు కబ్జా చేశారని విచారణ జరిపించి కబ్జా దారుల నుండి స్మశాన వాటిక భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న, నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మహమ్మద్ సలీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజీత్ రెడ్డి, బోనగిరి ప్రశాంత్, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# వీధి వ్యాపారుల షెడ్లను వెంటనే ప్రారంభించాలి

**- మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి జిల్లా కలెక్టర్‌కు వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వీధి వ్యాపారుల కోసం గొల్లపల్లి రోడ్డులో నిర్మించిన షెడ్లను వెంటనే ప్రారంభించి, వీధి వ్యాపారులకు అప్పగించాలని కోరుతూ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బిజెపి నాయకురాలు డా.భోగ శ్రావణి గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రహదారుల వెడల్పు,వీధి వ్యాపారుల కోసం కేటాయించే 37 షెడ్ల నిర్మాణం పూర్తి అయినప్పటికీ కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆ షెడ్లను ప్రారంభించకుండా తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా పట్టణ ప్రగతి,మెప్మా నిధుల ద్వారా నిర్మించవలసి ఉన్న మిగితా 23 షెడ్ల నిర్మాణాన్ని కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు.ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన షెడ్లను వీధి వ్యాపారులకు అప్పగించేలా ఆదేశాలు జారీ చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంతో పాటు వీధి వ్యాపారులకు చేయూతనివ్వాలని వినతిపత్రంలో కోరారు.

# నేడు జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ సమావేశం

**- అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో తిరుగులేని రాజకీయ శక్తి బిఆర్ఎస్ పార్టీ అని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ విప్ భాను ప్రసాద రావు, జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జడ్పిటిసిలు, గ్రంథాలయ చైర్మన్లు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా రైతు సమన్వయ సమితి బాధ్యులు, మండల రైతు సమన్వయ సమితి బాధ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ఫ్యాక్స్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ప్రధాన నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

# బిజెపి ఎన్నారై సెల్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్రపన్నీరు

**- బిజెపి నాయకులు డా.శైలేంధర్ రెడ్డి భేటీ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఎన్నారై సెల్ గల్ఫ్,మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు,డాక్టర్ శైలేంధర్‌రెడ్డితో గురువారం జగిత్యాలలో భేటీ అయ్యారు.డాక్టర్ శైలేంధర్‌రెడ్డి నివాసానికి వెళ్లిన నరేంద్రపన్నీరు మర్యాదపూర్వకంగా కలిశారు.రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సుమారు గంట పాటు ఈ భేటి జరిగినట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి.ఈ నేపథ్యంలో తాజా సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.శైలేంధర్ రెడ్డి బిజెపిలో చేరాక నరేంద్ర పన్నీరు కలవడం ఇదే మొదటిసారి.ఈ సమావేశంలో బీర్‌పూర్ ఓబిసి మోర్చా అధ్యక్షులు బసవరాజుల సంతోష్, చందుర్తి మండలం బిజెపి మండల ఉపాధ్యాక్షులు వంకాయల కార్తీక్, కొడిమ్యాల మండల ఐటీ సెల్ కన్వీనర్ భైరి కార్తీక్, కోనరావుపేట, చందుర్తి బిజెపి నాయకులు, శ్రీకాంత్, రాజు, నరేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ప్రయోగాల పట్ల ఆసక్తి,పెంచేందుకు సంచార విజ్ఞాన - గణిత ప్రయోగాలు

- జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** జిల్లాలోని ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో ప్రయోగాల పట్ల ఆసక్తి,శాస్త్రీయ అభిరుచి,పరిశీలనాత్మక శక్తిని పెంపొందించాలనే ప్రధాన లక్ష్యంతో సంచార విజ్ఞాన-గణిత ప్రయోగశాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావు అన్నారు. గురువారం మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాలలో సంచార ప్రయోగశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు ప్రయోగాలు ద్వారా గుణాత్మక విద్యనందించారు. ఈ సందర్భంగా రవినందనరావు మాట్లాడుతూ 6 నుండి 10వ తరగతి పాఠ్య పుస్తకంలోని కఠిన అంశాలను కృత్యాధార బోధన ద్వారా సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాలలోని 122 ఉన్నత పాఠశాలలకు గాను 100 శాతం ఈ విద్యాసంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు రెండె పాఠశాలల్లో మండలాల వారిగా ప్రత్యేక కార్యక్రమంను బృందాలు 57 మంది విషయ నిష్ణాతులతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్,డిఇ ఒలు ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్రంలోని మరే జిల్లాలో లేని రీతిలో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. భౌతిక రసాయనశాస్త్రం,గణితం,వృక్ష జీవశాస్త్రాలలోని 60 కి పైగా అంశాలను ఈ కృత్యాధార బోధనలో వివరించారు. గత ఏడాది జిల్లాలో ఇది సత్ఫలితాల నిచ్చినందున ఈ విద్యాసంవత్సరంలో కూడా సులువైన రీతిలో ప్రయోగాలు విద్యార్థులతో చేయించడంతో పాటుగా పది విద్యార్థులకు పలు విషయాలలో టిప్స్ కూడా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.సుజాత,రిసోర్స్ పర్సన్స్ జి.వెంకటరమణ, బి.పురుషోత్తం, కిషన్‌రావు, రహీం, సంతోష్‌కుమార్, వెంకటపతి, చాంద్ పాషతో పాటుగా పిజిటి లు ఎ.అశోక్‌కుమార్, జి.శ్రీనివాస్, ప్రసాద్, బి.కిరణ్‌కుమార్, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదటికి వచ్చిన ఆర్ఎఫ్‌సిఎల్ సమస్య

మొదటి పేజీ తరువాయి...



గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదీ నుంచి వస్తున్న వాయిదాలు నేటికి నెరవేరలేదు. జనవరి మొదటి వారంలో ఇచ్చిన చెక్కులు మార్చి మొదటి రెండు రోజుల్లో డబ్బులు జమా అవుతాయన్న డబ్బులు రాకపోవడంతో బాధితులు మళ్లీ ఆందోళన చెందుతున్నారు. మార్చి మొదటి వారంలో చెక్కుల్లో డబ్బులు జమా కావడంతో బాధితులు మళ్లీ సబ్ కాంట్రాక్టర్లను కలిసినట్లు తెలిపారు. సబ్ కాంట్రాక్టర్లు మళ్లీ మార్చి 15వ తారీఖు వరకు వాయిదా పెట్టారని, ఆ వాయిదా కూడా దాటి పోవడంతో ఏమి చేసుడని బాధ పడుతున్నారు. ఈ నెల 25వ తేదిన చివరి వాయిదాగా చెల్లిస్తామని సబ్ కాంట్రాక్టర్లు తెలిపినట్లు ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు తెలిపారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు కొందరు గురువారం సమావేశమై చర్చించుకున్నారు. ఉన్న డబ్బులు పోయి ఉద్యోగం లేక నానా ఇబ్బందులు పడుతున్నామని వారు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారు. గత ఏడాదిన్నర క్రితం ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో భారీ కుంభకోణం జరిగింది. దాదాపు 4 వందల మంది నిరుద్యోగుల నుంచి 5, 6 లక్షల నుంచి 10లక్షల వరకు ఒక్కొక్కరి నుంచి అందినంతగా బ్రోకర్లు వసూలు చేశారు. ఈ బోకర్ల సంఖ్య కూడా 76 మంది దాటింది. ఉద్యోగం, డబ్బు పోయిన నేపథ్యంలో ఆందోళన చెందిన కార్మికులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడగా, ముంజం హరీష్ అనే యువకుడు గత సంవత్సరం ఆగస్టు 27వ తేదిన మృతి చెందిన విషయం ఈ ప్రాంత ప్రజలకు విధితమే. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల్లో మొదటి మరణం చెందిన ముంజం హరీష్ భార్యకు, కొడుకుకు అందిస్తామన్న సహాయం కూడా, ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అందకపోవడం గమనార్హం. అయితే ముంజం హరీష్ మృతి చెందిన తరువాత వెంటనే రామగుండం ఎమ్మెల్యే అఖిల పక్ష కమిటీ ఒకటి ఏర్పాటు చేశారు. డబ్బులు ఇచ్చిన నిరుద్యోగులందరికీ పైసా పోకుండా తిరిగి వస్తాయని, తాను బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే కూడా ఇప్పటి వరకు కనీసం సగానికి తక్కువ 45శాతం చెల్లించకపోవడం పట్ల కూడా నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఒక దశలో అక్టోబర్ 25, 2022 తారీఖు డెడ్ లైన్‌గా ప్రకటించి అందరి డబ్బులు చెల్లిస్తామని ప్రకటించిన అఖిల పక్షం నాయకులు కూడా సబ్ కాంట్రాక్టర్లు ఇవ్వనందు వల్ల ఏమీ చేయలేకపోతున్నారు. మాట పరంగా ఒత్తిడి తెచ్చినప్పటికీ సబ్ కాంట్రాక్టర్లు డబ్బులు ఇవ్వకపోవడమే ప్రధాన కారణంగా నిలుస్తున్నట్లు కనబడుతుంది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ పోను జనవరి మొదటి వారంలో చెక్కులు ఇచ్చారు. ఆ చెక్కుల రూపేనా కూడా కేవలం 45శాతం డబ్బు ఇవ్వడానికే సబ్ కాంట్రాక్టర్లు అంగీకరించారని, అతి కొద్ది మంది అఖిల పక్షం నాయకులు తెలిపారు. ఆ చెక్కులు కూడా మార్చి మొదటి వారంలో డబ్బు జమా అవుతుందని తెలిపారు. అయితే 15వ తారీఖు వరకు కూడా డబ్బు జమా కాకపోవడంతో బాధితులు తిరిగి ఆందోళన చెందుతున్నారు. నాయకులు, అధికారులు ఇప్పటికైనా తమ సమస్యను పట్టించుకోవాలని కోరుతున్నారు. సబ్ కాంట్రాక్టర్లు తిరిగి ఈ నెల 25వ తేదీకి వాయిదా పెడుతున్నారని వారు వాపోయారు. తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించడానికి ఎందుకు చేతులు తిరిగి రావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. తీసుకున్న డబ్బు నుంచి సగం కంటే తక్కువ తీసుకోవడానికి అంగీకరించినప్పటికీ ఇప్పటికీ వాయిదాలు పొడగించడాన్ని వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రామగుండం పోలీస్ కమీషనరేట్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిపి రెమా రాజేశ్వరీ తమ నిరుద్యోగుల సమస్యను మానవతా ధృక్పథంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని, తమ డబ్బు తిరిగి చెల్లించేందుకు సిపి చొరవ చూపాలని, ఆమె మాత్రమే తమకు ప్రత్యామ్నాయ శక్తిగా కనిపిస్తున్నారని బాధితులు ఆమెను వేడుకున్నారు.



# సివిల్ విభాగంలో భద్రతా వారోత్సవాలు




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని సివిల్ విభాగంలో భద్రతా వారోత్సవాల్లో భాగంగా రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్షణ పట్ల సివిల్ కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించారు. సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 13 నుంచి 21 వరకు భద్రతా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో రక్షణ పట్ల ప్రతి సంవత్సరం ఈ అవగాహన వారోత్సవాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఉద్యోగిక రక్షణ పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగ కూడా అధికారుల, సూపర్ వైజర్ల వైజర్ల సలహాలు పాటిస్తూ రక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి బండి సత్యనారాయణ, డిజిఎం సివిల్ నవీన్, డివైఎస్‌సి వసంత్ కుమార్, దుర్గ ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న

# సిద్దిపేట టౌన్ ఏసీపీ చల్లా దేవారెడ్డి




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని గురువారం సిద్దిపేట టౌన్ ఏసీపీ చల్లా దేవారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# ప్రణిధి ఫౌండేషన్ నవాబుపేట వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

- ముఖ్య అతిథులుగా ఎస్సై దాస సుధాకర్



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోవు విద్యార్థులు నిరంతరం కఠిన, కఠోర శ్రమతో భయాన్ని వదిలి ధైర్యంగా పరీక్ష కేంద్రాలకు వెళ్ళి పరీక్షలు రాసి చక్కటి ఫలితాలని తేవాలని విద్యార్థులను ఎస్సై దాస సుధాకర్ కోరారు. చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రణిధి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు ప్రణిధి ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన పరీక్ష మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం ఎస్సై పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మొక్కను నాటారు. విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు, ప్రణిధి ఫౌండేషన్ కార్యనిర్వాహణ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పిల్లి తిరుపతి, గూళ్ళ రాజు, బోయిని వంశీకృష్ణ, బోయిని ప్రశాంత్, సంపత్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం బాధితులకు అండగా

# పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు అండగా నిలిచారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులతో కలిసి పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలో 2079 మంది ఆన్‌లైన్ అప్లికేషన్ పెట్టుకోవడం జరిగిందని, అందులో 484 మంది డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించారని, ఇంకా 1593 మంది లబ్ధిదారులకు రావాల్సిన డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డబుల్ బెడ్ రూం బాధితులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.



# మెజార్టీ రైతుల డిమాండ్ మేరకు 18 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం

**- సెస్ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త : మెజార్టీ రైతుల డిమాండ్ మేరకు సెస్ పరిధిలో 18, 19 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సెస్ వినియోగదారుల సేవా కేంద్రాన్ని చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని తమకు చాలామంది రైతుల ఫిర్యాదులు అందుతున్నాయని మెజార్టీ రైతుల అభిప్రాయాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. డేసిషన్ తీసుకు నేది ముఖ్యమంత్రి కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. 14 గంటల విద్యుత్ సరఫరా కావాలని రైతులు అంటున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ పరిధిలో 18 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు ఏదైతే కోరుకున్నారో దాని ప్రకారమే బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన మంత్రి కేటిఆర్ ప్రతిపాదించిన సెస్ డైరెక్టర్లనే సిరిసిల్ల ప్రాంత ప్రజలు గెలిపించారని తనకు రెండుసార్లు పట్టం కట్టిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. 10 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, 10 ఏళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కరెంటు సరఫరా చూశామని అన్నారు. కరెంటు సమస్యలు ఏవైనా అందుబాటులో ఉంటే డైరెక్టర్లకు గానీ తనకు గానీ చెబితే వెంటనే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎల్లారెడ్డిపేట సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు నాగరాణి పర్శరాములు గౌడ్, ఎలగందుల అనసూయ నర్సింలు, కోఆప్షన్ మెంబర్ జబ్బర్, ఏఎంసి మాజీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, గుగ్గిళ్ల నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బందారు బాల్‌రెడ్డి, బండలింగంపల్లి మాజీ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీసం రాజ్యం, అజ్మీరా రాజు నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల సందీప్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సీత్యానాయక్, మహిళా మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళీమోహన్‌గౌడ్, కులనూరి శంకర్, గ్రామశాఖ అధ్యక్షురాలు మంజుల, టిఆర ఎస్ పార్టీ వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం



రుద్రంగి, ప్రభాతవార్త : కెల్విన్ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె సంబంధిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేశోరాంలో త్రిముఖ పోటీ

**- గుర్తుల కేటాయింపు - ఈ నెల 20న ఎన్నికలు**

**- మొదలైన ప్రచార పర్వం**

పాలకుర్తి, ప్రభాతవార్త. కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కోలాహలం మొదలయ్యింది. ఈ నెల 20న గుర్తింపు కార్మిక సంఘానికి జరుగనున్న ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. గురువారం ఒక ప్యానల్ అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో త్రిముఖ పోటీగా మారింది. ఎన్నికల గుర్తులు కూడా కేటాయించడంతో అభ్యర్థులు తమ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. మొత్తం 263 మంది కార్మికులు తమ ప్రతినిధులుగా అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోనున్నారు. రెండు సంవత్సరాల అనంతరం ప్రస్తుత ఎన్నికలు తెర మీదకు వచ్చాయి. ఆటో గుర్తుతో తాజా మాజీ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, మైన్స్ సీనియర్ కార్మికుడు దాడి మహేష్ ప్రధాన కార్యదర్శిగా బరి నిలిచారు. ధర్మచక్రం గుర్తుతో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఐంజపురి నవీన్ అధ్యక్షునిగా, రమేష్ మౌర్య ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్నారు. చేతిలో చెయ్యి గుర్తుతో కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య అధ్యక్షునిగా, రాజశ్రీ సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్నారు. గతం కంటే భిన్నంగా ఈసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రచార పర్వానికి దాదాపు పది రోజుల సమయం ఉండేది. కానీ ఈసారి కేవలం ఎన్నికల తంతు మొత్తం వారం రోజుల్లో ముగుస్తుంది. అభ్యర్థులు సమయం తక్కువ ఉండటంతో గెలవడానికి అన్ని ప్రయత్నాలు ప్రారంభించారు.

## రామగుండం కార్పొరేషన్‌లో వాహనాల కొనుగోళ్లలో గోల్‌మాల్

**- విజిలెన్స్ విచారణ పారదర్శకంగా నిర్వహించాలి**

**- సిపిఐ నేత మద్దెల దినేష్**



గోదావరిఖని, ప్రభాతవార్త. పెద్దపల్లి జిల్లాలో పేరుకే పెద్ద కార్పొరేషన్ మన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కానీ దానిలో అన్ని శాఖలలో అవినీతి అగ్రభాగాన రాజ్యమేలుతుందని, ప్రతి పనిలో కమీషన్లు, కక్కుర్తిపడే వారు, లంచాలు తీసుకునే వారు కాంట్రాక్టర్ల పర్సెంటేజీల కోసం ఆశపడే ప్రజాప్రతినిధులు కొంత మంది అవినీతి అధికారుల బాగోతాలు ఇంతింత కాదని సిపిఐ నాయకులు మద్దెల దినేష్ ఆరోపించారు. లేని వాహనాలు ఉన్నట్లు వాటిని కొనుగోలు చేసినట్లు ఏకంగా బిల్లులు చెల్లించి, లక్షల రూపాయలు దండుకొని చేతులు దులుపుకుంటుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. రామగుండం కార్పొరేషన్‌లో పట్టణ ప్రగతి నిధులు 24.26లక్షలతో ఎక్స్ వేటర్, అలాగే జెట్టింగ్ మిషన్ కొనుగోలు చేసినట్లు జూన్ 2021లో 1.34 కోట్ల చెల్లింపులు చేసినట్లు రికార్డులలో ఉందన్నారు. కానీ ఆ వాహనాలు మాత్రం ఇప్పటికీ కార్పొరేషన్‌కు చేరలేదని, ప్రధానంగా శానిటేషన్ విభాగంలో వాహనాల కొనుగోళ్ల విషయంలో కోట్లాది రూపాయల కుంభ కోణం జరిగిందని వారు ఆరోపించారు. లక్షలాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నప్పటికీ అధికారులకు మరో వైపు కమీషన్లకు కక్కుర్తి పడే నేతలకు ఎలాంటి చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ విజిలెన్స్ విచారణ పారదర్శకంగా చేసి ప్రజాధనాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ రంగంలో లోన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకై మార్చి 18న జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. భారత ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్ (ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్) ప్రైవేట్ రంగంలో 40లోన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకై మార్చి 18న ఉదయం 11గంటలకు స్థానిక ఐటిఐలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు ఇంటర్, డిగ్రీతోపాటు ద్విచక్ర వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఎంపికైన వారు రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రాంతంలో నైనా పని చేసే విధంగా ఉండాలని, ఆసక్తి అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువకులు జాబ్ మేళాకు పూర్తి సమాచారం, సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8985336947, 9502642441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు కోరారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలి



వేములవాడ, ప్రభాతవార్త : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో రాణించాలని నిర్మల ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఆన్సీ జార్జ్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రేణుక అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శాంతినగర్‌లోని నిర్మల ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సిస్టర్ ఆన్సీ జార్జ్, హెచ్ఎం సిస్టర్ రేణుకలు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమైనది అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. నేటి సమాజంలో ఐకమత్యంగా మెదలుతూ ఒకరికొకరు స్నేహభావాన్ని కలిగి ఉండాలన్నారు. ఇతరులకు సహాయం చేయడంలో తమవంతు చేయూత అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు చేరువ



వేములవాడ, ప్రభాతవార్త : టిడిపి పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు చేరువయ్యాయని పార్టీ పట్టణ కోఆర్డినేటర్ ముప్పిడి శ్రీధర్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 16, 17 వార్డుల్లో గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే పేదల బతుకులు బాగుపడ్డాయన్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత దివంగత నేత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం, కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా సాహసోపేత నిర్ణయాలతో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మహత్తర ఆశయంతో ఆ మహనీయుడు స్థాపించిన తెలుగు దేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమేందర్, నాయకులు రామస్వామి, రమణ యాదవ్, గిన్నె రవి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సాయం అందజేత



రుద్రంగి, ప్రభాతవార్త : ఇన్నార్యర్ల నెపంతో నక్స లైట్ల కాల్పుల్లో మరణించి చిన గుగులోతు విజయ, భర్త కీ.శే. చిన్న గజన్, గుగులోతు గంగి, భర్త లింబ, గుగులోతు లతాబాయి, భర్త గజన్ కుటుంబాలకు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రూ.5 లక్షల ఆర్థికసాయాన్ని ఎంపీపీ గంగం స్వరూపారాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ గుగులోతు గంగి, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో శంకర్, ఉపతహసీల్దార్ మల్లయ్య, గిర్దవార్ నవీన్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దెగావత్ తిరుపతి, గంగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి పొందాలి

### - ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్

ముత్తారం, ప్రభాతవార్త.



మహిళలు స్వయం ఉపాధి పొందాలని, తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ అన్నారు. గురువారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో నిర్వహించిన సర్టిఫికేట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆమెతోపాటు జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి ద్వారా గత ఏడాది అనేక రకాల వృత్తి విద్య కోర్సులను నేర్పించి ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ వారి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఉత్తీర్ణత సాధించిన వారికి కోర్సుల వారీగా సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభావిత గ్రామాల సంక్షేమానికి, అభ్యున్నతికి సింగరేణి కృషి చేస్తుందని అన్నారు. సింగరేణి ఇచ్చే శిక్షణలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, టిబిజికెఎస్ ప్రతినిధి చిప్ప సత్యనారాయణ, ఫ్యాకల్టీ సభ్యులు, సేవా మహిళలు, వివిధ కోర్సులలో శిక్షణ తీసుకున్న యైటింక్లయిన్ కాలనీ, పోతన కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## ఆలస్యం చేయకుండా వేజ్‌బోర్డు వెంటనే అమలు చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



బొగ్గు గని కార్మికులకు 11వ వేజ్‌బోర్డును ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆర్జీ 2 ఒసిపి 3 కృషి భవన్‌లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలపరిమితి ముగిసిన 20 నెలలు దాటినప్పటికీ అలవెన్సులపై చర్చించకుండా కేవలం మినిమం గ్యారెంటీ బెన్‌ఫిట్ 19శాతాన్ని ఒప్పుకొని కావాలని కాలయాపన చేయడాన్ని ఖండించారు. ఆలస్యం చేయడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఆకర్షితులై యూనియన్‌లో చేరిన 60 మందికి ఆయన కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ చర్చల ప్రతినిధి కొత్త సత్యనారాయణ రెడ్డి, ఫిట్ కార్యదర్శి కొంగ రవీందర్, జిఎం కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ఆకుల రాజిరెడ్డి, కొంగ రవీందర్, జిఎం కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ఆకుల రాజిరెడ్డి, తోకల సమ్మయ్య, రవీందర్ రెడ్డి, ఏరియా కార్యదర్శి బాలయ్య, కూర తిరుపతి, మామిడి తిరుపతి, షిఫ్ట్ ఇన్‌ఛార్జి ప్రభాకర్ రెడ్డి, సిఈఆర్ క్లబ్ సెక్రటరీ అమీద్, కల్లూరి రాజయ్య, ఇంద్రసేన, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద చిన్నారులకు పాకెట్ మనీ అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పుప్పాల సంహిత జన్మదినం సందర్భంగా తారక రామనగర్‌లోని అంగన్‌వాడీ బడిలోని నిరుపేదకుటుంబాలకు చెందిన చిన్నారులకు సంహిత తల్లిదండ్రులు రవీంద్రనాథ్, లత పాకెట్ మనీని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో రామగుండం ఏరియా కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేజిక్ రాజా, అక్షయ పాత్ర స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ముద్దసాని సంధ్యారెడ్డి, ఫౌండేషన్ కార్యనిర్వాహకులు దయానంద్ గాంధీ, వందన్ రాజ్, అంగన్‌వాడీ టీచర్ల సంఘం బాధ్యులు ఎస్.స్వర్ణలత, శారద, వకుళ, మినహాజ్, భాగ్యలక్ష్మి, జ్యోతి తదితరులున్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి గేటు బహుకరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:



శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానానికి హన్మకొండ పట్టణానికి చెందిన క్రీ.శే. పెద్దోజు వీరాచారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన దాతలు పెద్దోజు సరోజన కుమారులు నరేంద్ర చారి, సురేంద్ర చారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి గేటు (గ్రిల్స్) విరాళంగా సమర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీ లక్ష్మి చెన్నకేశవ దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## ఈ నెల 18, 19న బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 18, 19న బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరుగుతాయని బిజెపి నాయకులు క్యాతం వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న రాష్ట్ర పదాధికారులతో సమావేశం, 19న రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్ నాంపల్లిలోని రోజ్ గార్డెన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా అధ్యక్షతన నిర్వహించనున్న సదస్సులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తోపాటు బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ నాయకులు ప్రసంగించనున్నారని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన నూనేటి పద్మ కొమురయ్య కుమార్తె సంధ్య మహేష్ వివాహ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీశైలం, బిఆర్‌ఎస్ నాయకులు లింగం చిన్న మల్లయ్య, కూరాకుల ఓదెలు, రావుల కుమార్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ తూటి రజిత రఫీ, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్‌తో కలిసి వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు మాట్లాడుతూ ముత్తారం మండల అభివృద్ధికి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, మండల బిసిసెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య, బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీంద్రచారి, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు అనవేన శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సంతోష్ తదితరులున్నారు.




## ఏఎల్‌పిలో కేబుల్ చోరీ

రామగిరి, మార్చి16, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో సుమారుగా 100మీటర్ల రాగి కేబుల్ చోరీకి గురైన సంఘటన లేటుగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే ఏఎల్‌పి క్వారీలో ఉన్న కేబుల్ యార్డ్‌లోని 70ఎంఎం ఆర్మూర్ కేబుల్‌లో గత ఆదివారం రాత్రి షిఫ్టులో చోరీ జరిగినట్లు విశ్వసనీయంగా గురువారం తెలిసింది. అయితే దీనిని సంబంధిత అధికారులు బయటకు పొక్కకుండా లోలోపల విచారణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా మేలుకువలున్న టీం, స్కిల్ ఉన్న సంబంధిత గార్డులను ముఖ్యమైన ప్రదేశాల్లో విధులకు వినియోగించుకోవడం లేదని దీంతో ఇటీవలే చోరీలు జరుగుతున్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. అదే విధంగా ఈవ్యవహారం గత కొద్ది రోజులుగా సాగుతున్నట్లు పుకార్లు షికార్లు కుడుతున్నాయి. ఈసంఘటనపై ప్రత్యేక అధికారులు విచారించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. దీనిపై ఆర్జీ3, ఏపిఎఎ అధికార ప్రతినిధిని 6.55కి సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## ఘనంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల గ్రామంలో గురువారం గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, కొత్తిరెడ్డి సంపత్‌రెడ్డి, గాజుల తిరుపతి, గట్టు ఐలయ్య, రంగు వెంకట్, జనగాం చెంద్రయ్య, దూలం నరసమ్మ, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ మల్లిఖార్జున స్వామి వారి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం లో భాగంగా గురువారం పోచమ్మ, మైసమ్మ తల్లులకు బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనంతో ఆలయానికి బయలుదేరి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు, డప్పుచప్పుళ్ళు, డిజె మోతలతో ఆలయ ప్రాంగణం

# పేద ప్రజల కళ్లల్లో వెలుగులు నింపడమే కేసీఆర్ లక్ష్యం

**- జెడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: పేద ప్రజల కళ్లల్లో వెలుగులు నింపడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని జెడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్ అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జెడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్ ప్రారంభించారు. ఈ కంటి వెలుగు పరీక్షలు దాదాపు 13 రోజులు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యమని, ప్రజల కళ్లల్లో వెలుగులు నింపడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టారని వారు కొనియాడారు. ఈ మధ్యకాలంలో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జిల్లాలో ప్రవేశపెట్టడం జిల్లాకే గర్వకారణంగా ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువేరియా, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ చందు, డాక్టర్ సనా జవేరియా, శంకర్ రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, సూపర్‌వైజర్ రత్న కుమారి, అమరేందర్ అప్తొమెట్రిస్ట్, పవన్ డాటి ఎంట్రీ ఆపరేటర్, ఆరోగ్య శాఖ సిబ్బంది సంధ్య, శ్రీముఖ, గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఎంపిటిసి నేరేళ్ల వసుంధర వెంకన్న, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కనపర్తి లింగారావు, ఉప సర్పంచ్ పోషిణి సత్యనారాయణ, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వొళ్ళాల శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ నాయకుడు మొహమ్మద్ రహమాన్, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ జీయం ఆనందరావుకు సన్మానం



రామగిరి, మార్చి16, ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో పర్సనల్ జీయంగా ఫిబ్రవరి28 వరకు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఏ.ఆనందరావును ఆర్జీ3 ఏరియా జీయం వాలువాతో సన్మానించారు. వివరాల్లోకి వెళ్తితే గురువారం ఆర్జీ3 ఏరియా జీయం కార్యాలయంలో రిటైర్డ్ పర్సనల్ జీయం ఆనంద రావుకు సన్మాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏరియా జీయం తన్నీరు వెంకటేశ్వరరావు, తదితర అధికారులతో కలిసి ఆయనను వాలువాతో సన్మాంచి, జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా రిటైర్డ్ జీయం ఆనందరావు స్నేహపూర్వక సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, పర్సనల్ డీజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, తదితర అధికారులున్నారు.

# జమ్మికుంటలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



జమ్మికుంట, ప్రభాత వార్త: దేశసేవే దేవుడు సేవా అని నమ్మి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన ఆంధ్ర రాష్ట్ర సాధకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించారు. వైశ్య కులంలో పుట్టిన ఆణిముత్యం పొట్టి శ్రీరాములు అని జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు రావికంటి నీలకంఠం అన్నారు. 1901 వ సంవత్సరం మార్చి 16న జన్మించిన పొట్టిశ్రీరాములు తెలుగు రాష్ట్రాలు ఒకటిగా ఉండాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప మహానీయుడని అన్నారు. వైశ్య జాతి గర్వించదగ్గ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, నేటి యువత అతనిని ఆదర్శంగా తీసుకుని వైశ్యుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. వైశ్యులంతా ఐకమత్యంతో ఉంటే సాధించలేదని ఏమి అన్నారు. జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, జోనల్ చైర్మన్ తంగళ్ళపల్లి రాయభాస్కర్, వాసవి క్లబ్ సభ్యులు రావికంటి రవీందర్, కాసం సాంబయ్య, కాసం దేవదాసు, జొన్నల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

మల్యాల, ప్రభాత వార్త: రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల అకాల వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపినందున జగిత్యాల జిల్లాలో కూడా తేలిక పాటి నుండి మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ కోరారు. మొక్కజొన్న, పసుపు, కందులు కల్లాలలోని పంటలను ముందు జాగ్రత్త చర్యలను రైతులు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఇల్లందకుంటలో ప్రమాదకరంగా మారిన గుంతలు



ప్రభాతవార్త, ఇల్లందకుంటః ఇల్లందకుంట మండల కేంద్రంలో వృద్దాశ్రమం మూల మలుపు వద్ద ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతల వలన ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని సదరు వాహనదారులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. అలాగే అక్కడ నీరు లీకేజ్ కావడం వలన వాటిలోకి నీరు ప్రవేశించి ఆ మార్గం మరింత ఇబ్బందిగా తయారయ్యిందని, ఈ గుంతల వలన వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగక ముందే 'ఆర్ అండ్ బీ' డిపార్ట్‌మెంట్ వారు శ్రద్ధ వహించి వీటిని పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని వేడుకొంటున్నారు. అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 28 నుండి ఏప్రిల్ 9 వరకు జరిగే వార్షక బ్రహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని, అలాగే ఈనెల 30న జరిగే శ్రీరామనవమికి భక్తుల రద్దీ ఎక్కువ ఉండే అవకాశాలు ఉన్నందున గ్రామ సర్పంచ్, ఎమ్‌పిటిసిలు, అధికారులు తమ బాధ్యతగా తీసుకొని వీటిని పూడ్చే ప్రయత్నం చేయాలని వాహనదారులు ప్రాధేయపడుతున్నారు.

# అభివృద్ధి అంటే ఇదేనా కమీషనర్ సారూ..!

**- అధ్వానంగా మారిన రోడ్డు.... ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**- మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక**



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొండూరు కాంప్లెక్స్ ఏరియాలోని సిసి రోడ్డు డ్యామేజ్ అయి ఇనుప రాడ్లు తేలి వచ్చిపోయే వాహనదారులకు స్కూల్ పిల్లలకు పిల్లల తల్లి దండ్రులకు ప్రమాదకరంగా రోడ్డు మారాయని కమీషనర్ సారూ అభివృద్ధి అంటే ఇదేనా అని జమ్మికుంట మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కమీషనర్ సారూ వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# మున్సిపల్ ఇంచార్జీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సమ్మయ్య



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ ఇంచార్జీ కమీష నర్‌గా హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా ఎస్. సమ్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సమ్మయ్య జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్న కె. సమ్మయ్య సెలవు పై వెళ్ళడంతో జమ్మికుంట మున్సిపల్ కమీషన ర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ ఎస్. సమ్మయ్య ను మున్సిపల్ సిబ్బ ంది పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇకపై ప్రతి సోమవారం తహశీల్ధార్ కార్యాలయంలో ప్రజావాణి

మల్యాల, ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకపై అన్ని మండలాల్లోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కు దూర ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని వారికి ప్రయాణం ఇబ్బంది అవుతున్నందున మండల స్థాయి అధికారులతో మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయంలోనే ప్రజావాణి నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈనెల 20 సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్యాల తహశీల్ధార్ డి. సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.

# మల్యాల పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ కు అవార్డు



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల పోలీస్ స్టేషన్ లో రిసెప్షనిస్ట్ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ జ్యోతి బెస్ట్ పోలీస్ రిసెప్షనిస్ట్ అవార్డు పొందారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అదనపు డిజీపి అవార్డును అందజేశారు. స్టేషన్ కు వచ్చే బాధితులకు సహాయం అందించి అంకిత భావంతో విధులు నిర్వహించడం పట్ల అవార్డు పొందడం పై తోటి సిబ్బంది అభినందించారు.

# లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెల్లం శ్రీనివాస్-జ్యోతి దంపతుల భారోసా

రామగిరి, మార్చి16, ప్రభాతవార్త

సెంటినరీకాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెంబర్స్ బెల్లం శ్రీనివాస్-జ్యోతి దంపతులు వారి కార్యలయంలో పని చేస్తున్న ఔట్స్ర్సింగ్ కార్మికుని కూతురికి బుధవారం భారోసాను కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థలో ఆర్జీ3 ఏరియా లో సివిల్ ఇంజనీరుగా పని చేస్తు న్న బెల్లం శ్రీనివాస్-జ్యోతి క్లర్కులు ప్రజలకు సేవా చేయాలనే ఉద్దే శంతో సెంటినరీకాలనీ లైన్స్‌క్లబ్ లో సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈక్రమంలో గతంలో కూడా పలువురికి ఆర్థికంగా సహాయంను క్లబ్ ఆధ్వర్యంలో చేశారు. అలాగే ప్రసుతం అదే కార్యలయంలో ఔట్స్ర్సింగ్ కార్మికుడు బూస సురేష్ కూతురి పేరుపై స్థానిక పోస్టాఫీసులో రూ.10 వేలతో జీవన్ సుకన్య పాలసీ బాండు చేయించి వారికి అందజేసి చిన్నపిల్ల భవిష్యత్‌కు భారోసానిచ్చారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు మూల్మూరి శ్రీనివాస్, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి, పలువురు బెల్లం శ్రీనివాస్-జ్యోతి దంపతులను అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆంకాక్షించారు.




# డయల్ యువర్ కాల్‌కి స్పందించిన అధికారులు



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గత కొన్నేళ్ళుగా బస్సు రవాణా సౌకర్యం కరువైంది. కొన్ని రోజుల క్రితం సర్పంచ్ ఆగయ్య మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గ్రామ అభివృద్ధితో పాటు గ్రామ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. పాపయ్యపల్లి గ్రామం నుండి నిత్యం జమ్మికుంటకు విద్యార్థులు, అవసర నిత్యం పదుల సంఖ్యలో జనాలు జమ్మికుంటకు వస్తుంటారు. నేడు నిర్వహించిన కాల్ యువర్ డిఎం కి గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్తులు కాల్ చేశారు. సర్పంచ్ ఆగయ్య వెంటనే ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి కి సమాచారం అందించగా కౌశిక్ రెడ్డి అధికారులతో మాట్లాడి పాపయ్యపల్లి గ్రామానికి నిత్యం ఆర్టీసీ బస్సు నడవాలని కోరారు. గ్రామంలో ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదని అధికారులకు సూచించారు. సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి, ఆర్టీసీ డిఎం అర్పిత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెకారి రాము, పాలకవర్గ సభ్యులు సరోజన, స్రవంతి సురేష్, శంకర్, స్వరూప, రవీందర్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను ఎబివిపి ఆధ్వర్యంలో దగ్ధం

**నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం**

**ఏబివిపి జిల్లా ప్రముఖ్ సాయి కుమార్ ఫైర్**

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు,నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఏబివిపి జిల్లా ప్రముఖ్ సాయికుమార్ అన్నారు.టిఎస్పీఎస్సీ పత్రాల లీకేజీని నిరసిస్తూ టిఎస్పీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను ఎబివిపి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఏబివిపి నాయకులు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.విద్యార్థి నిరుద్యోగుల డిమాండ్‌తో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో టిఎస్పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.ఆ పరీక్షలను పారదర్శకంగా జరుపకుండా వ్యవహరించడంతో ప్రశ్నాపత్రాలు లీకై లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలపైన నీళ్లు చల్లిందన్నారు.పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టిఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని,అదేవిధంగా చేతగాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విస్తరక్ నల్ల నవీన్,నగర కార్యదర్శి మనువాద నందు,జోనల్ ఇంచార్జీలు రాజు,కార్తీక్,శ్రీనివాస్,మనోహర్,వినయ్,పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు పెంపు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వంచే ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ ( మహాత్మ జ్యోతిభా పూలే) తెలంగాణ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు తేది ఈనెల 20 వరకు పొడగించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, జనరల్ గురుకుల పాఠశాలల సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ గురుకుల పాఠశాలలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష, 5వ తరగతిలో చేరడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం (సీఈవో), అల్గునూర్ ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి తెలిపారు.

## పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



ధర్మపురి,ప్రభాతవార్త :

పేదరికంతో బాధపడుతున్న మూడు పేద కుటుంబాలకు స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ధర్మపురికి చెందిన దొంగరి పద్మ,మసీదు లక్ష్మి,పెంకర్ల శిరీష కుటుంబ సభ్యులకు నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రంగ హరినాథ్,రంగు లక్ష్మీనరహరి,పప్పుల శ్రీనివాస్,సిర్ప రాజేంధర్,కొండ రవీంధర్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తహశీల్దార్ కు వినతి**




ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మండల తహశీల్దార్ కె. రమేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 2001 నుండి 2014 వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఉద్యమానికి మద్దతుగా నిలిచిన జర్నలిస్టులను, వివిధ సంఘాల నాయకులను సైతం ప్రభుత్వం గుర్తించి వారికి ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల కోసమే ఉద్యమకారుల ఫోరం ఏర్పడిందని, వారి సంక్షేమం, వారి ఆత్మగౌరవం, వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలనేదే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల ఉద్యమకారులను గుర్తించి రానున్న ఎన్నికల్లో తమ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిఎం కేసీఆర్ ఇప్పటికైనా ఉద్యమకారుల గురించి ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ నిఖిల్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సాంబమూర్తి, వేల్పుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాల్‌పూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం పరిధిలోని అంబాలపూర్ గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు అందంగా బోనాలను అలంకరించి పోచమ్మ ఆలయం చుట్టూ ఊరేగించి ప్రజలు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఉత్సవాలు తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువత అధ్యక్షునిగా శేఖర్ నియామకం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముదిరాజ్ యువత అధ్యక్షునిగా దొంతర వేణు శేఖర్ నియమితులయ్యారు. గురువారం మల్యాల మండలం ముదిరాజ్ యువత ముఖ్య నాయకుల సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా యువత అధ్యక్షులు పందుగ బాలు, జగిత్యాల జిల్లా యువత అధ్యక్షులు చరణ్ ఆధ్వర్యంలో శేఖర్ ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని కూడా అందజేసినట్లు నాయకులు తెలిపారు.

## మండలానికి మరో 3 మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలానికి ఆదనంగా మరో మూడు మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మూడు యూనిట్లు మంజూరు కాగా ఇటీవల డ్రా పద్ధతిన లబ్దిదారుల ఎంపిక నిర్వహించారు. కాగా కొత్తగా మంజూరైన యూనిట్ల లబ్దిదారుల ఎంపిక ఈనెల 17న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు తమ ఆధార్, కులం, విద్యార్హతలు సంబంధించిన సర్టిఫికేట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి 16 ప్రభాతవార్త

తిరుడలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డు నందాపురంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ కన్నెబోయిన రేణుక లక్ష్మయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణకు వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పైబడిన అవసరమున్న వారికి మందులు, కళ్ళ అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్



వాసవి, సంధ్యరాణి, పూర్ణ శేఖర్, వార్డు ఆఫీసర్ సోమయ్య, విజయ్, ధనమ్మ, ఆశా, అంగనివాడి కార్యకర్తలు, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య పరిశ్రమల మూసివేతపై కొండమడుగు గ్రామస్తుల సంబరాలు

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పరిధిలోని రసాయన పరిశ్రమలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ గత 133 రోజుల పాటు కొండమడుగు కాలుష్య నిర్మూలన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు ఫలించాయని కాలుష్య నిర్మూలన సమితి నాయకులు చెరుకు భాస్కర్‌గౌడ్, గాండ్ల రవిలు పేర్కొన్నారు. కాలుష్య నిర్మూలన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట ఇటన నుంచి చెందక్ లాబరేటరీ అజంతా కెమికల్ ఆస్టార్ ఇండస్ట్రీస్ పరిశ్రమలను మూసివేస్తూ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మొదట చందక్ లాబరేటరీ ఆ తర్వాత అజంతా నేడు, ఆస్టార్ ఇండస్ట్రీ మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాలుష్య నిర్మూలన సమితి నాయకులు, గ్రామస్తులు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ద్వారా ఏదైనా సాధించగలం అనే దానికి ఇదే నిదర్శనమన్నారు. గ్రామాన్ని పట్టి పీడిస్తున్న కాలుస్య కంపెనీలపై సుదీర్ఘ పోరాటం ఫలితంగా సాధించిన ఫలితం అన్నారు. కాలుష్య పరిశ్రమల



మూసివేతకు చేపట్టిన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వులను విద్యుత్ పోలీస్, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరుమాళ్ల జహంగీర్, పెంటబోయిన ఎట్టయ్య, అరిగె వెంకటేశం, బండమీది శ్రీరాంగౌడ్, మునిగళ్ల కృష్ణ, కనకబోయిన శ్రీరాములు, జల్లి అంజయ్య తదితరులున్నారు.

## బీబీనగర్ చెరువు సుందరీకరణకై హెచ్‌ఎండిఎ అధికారుల పరిశీలన

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని బిబి చెరువు సుందరీకరించేందుకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం హెచ్ఎండిఎ అధికారులు బీబీనగర్ చెరువును సందర్శించారు. భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి చెరువులను సుందరీకరణ చేయడం కోసం పనులు చేపట్టేందుకు హెచ్ఎండిఎ అధికారులు సమాయాత్తమౌతున్నారు. ఈ నేపధ్యంలోనే బీబీనగర్ చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, హెచ్ఎండిఎ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ ప్రభాకర్, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, స్థానిక సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, హెచ్ఎండిఎ ఎస్ఈ



పరంజ్యోతి, ఆర్కిటెక్చర్ శ్రీలేఖ, ఈఈ లేక్ రామ్‌సింగ్, ఎఫ్ఆర్ఓ అఫ్రోజ్, ఎఇ వెంకన్న తదితరులున్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా ధ్వజారోహణ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం గణపతిపూజ, శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, సహస్రనామ పుష్పార్చన, ధ్వజారోహణం, హోమం తదితర ధార్మిక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి రాజు-సంధ్య, ఆలయ చైర్మన్ సుర్కంటి మహేందర్‌రెడ్డి-ఉమ, ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు-స్వప్నల దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కొనసం రాంరెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, తాడూరి శిరీష పరమేష్, ఉస్కొగుల రమేష్, సుర్కంటి కనకరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటిరెడ్డి, కానుగు శేఖర్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహ, చెవ్వగోని వెంకటేశం, కానుగుల వెంకటయ్య, బాల్యం వెంకటాచలపతి, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, బోరెం శేఖర్‌రెడ్డి, గట్టు పవన్, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## న్యాయ వ్యవస్థ పరిరక్షణ కోసమే ఐలు లక్ష్యం

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త



ఆల్ ఇండియా లాయన్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం చౌటుప్పల్ కోర్టులో ఘనంగా నిర్వహించారు. ఐలు ఆవిర్భవించి 42 సం.రాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పలువురు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ, పరిరక్షణ కోసం న్యాయవాదుల రక్షణ కోసం అనేక ఉద్యమాలను నిర్వహించామన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన వారికి రూ.10 వేల స్టైఫండ్ ఇవ్వాలన్నారు. న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు జెల్లా రమేష్, మక్తాల్ నర్సింహా, ఎండి.ఖయ్యూం పాషా, కోర్టు న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరి పరమేష్, నర్రి స్వామి, మహిపాల్‌రెడ్డి, బడుగు శ్రీకాంత్, డి.శ్రీశైలం, శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు దాత శ్రీహరి, ములుగు మల్లేశం, గందె సత్యనారాయణ, ఉగాదిశెట్టి ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సందీప్, దాచ నగేష్, రమేష్, తదితరులు ఉన్నారు.



## ఘనంగా పోటోళ్ల శ్యామ్‌గౌడ్ జన్మదిన వేడుకలు

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త

బీజెపి జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పిఆర్‌జి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అంతకు ముందు శ్యామ్‌గౌడ్ దంపతులు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సహృదయ అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. రాఘవాపురం గ్రామ పారిశుద్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు, వెంకటేశంగౌడ్, బాలక్రిష్ణగౌడ్, బిజెపి నాయకులు భువనగిరి స్వామి, కడెం సాయిలు, సోమ ఆరం శంకర్, సామల ప్రవీణ్‌రెడ్డి, సతీష్ నాయక్ తదితరులున్నారు.

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం :

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శనీయమని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని మొగ్దుంపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సదుద్దేశంతోనే కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలోని కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, వైద్యాధికారి యాదగిరి, ఎంపిటిసి జిట్టా రజిత అమరేందర్‌రెడ్డి, సర్పంచు పిసిక లక్ష్మీ లక్ష్మీనారాయణ, నాయకులు ఒగ్గు పాండు శ్రీరాములు తదితరులున్నారు.

## గురుకుల పాఠశాలలో దివీస్ ఉచిత వైద్య శిబిరం



చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని టిఎస్‌ఆర్‌జెసి ప్రిన్సిపల్ సరోజమ్మ అన్నారు. దివీస్ యాజమాన్యం సౌజన్యంతో గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥సౌజన్య ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్‌ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, సాయికృష్ణ తదితరులున్నారు.

# నిరుపేద యువతి పెళ్లికి ఆర్థికసాయం అందించిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మోతే రాజేశం కూతరు రమ్య వివాహం నిశ్చయముకాగా నిరుపేద కుటుంబం ఆర్థిక సహాయం చేయాలని స్థానిక నాయకులు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి సర్పంచి బంటి ఎల్లయ్య చేతుల మీదుగా ఐదు వేలు,పట్టుచీరను పెళ్లి కూతురుకు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య,మండల ప్రెసిడెంట్ అమరగాన్ని శ్రీనివాస్‌గౌడ్,జిల్లా నాయకులు జెట్టి సతీష్,శ్రీనివాస్,శివకుమార్,దీకొండ రాములు,తీగల నారాయణలు పాల్గొన్నారు.



## కార్యదర్శి పై దాడికి నిరసన తెలిపిన కార్యదర్శులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం రాములపెల్ల కార్యదర్శి పై తీట్ల అజయ్ అనే వ్యక్తి విధులకు అటంగం కల్పిస్తూ ఆకారణంగా దూషిస్తూ దాడి చేయడంపై గురువారం పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలుపుతూ విధులను బహిష్కరించారు. ప్రభుత్వ విధానాల ప్రకారం విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులపై దాడి చేసిన వ్యక్తి చర్యలు



తీసుకునేలా చేయాలని ఎంపీఓ అనిల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ సౌజన్యంతో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన క్విజ్ ముగ్గుల పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జడల సత్యనారాయణ,ఎస్ఎంసి చైర్మన్ మండల శ్రీశైలం,తాటిపెల్లి సతీష్‌బాబు లతో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రుద్ర శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు, కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్, పద్మశాలీ సంఘ ఆధ్వర్యంలో స్థానిక శ్రీసాయిబాబా ఆలయంలో ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్ల ఆనందంగా గడుపాలని కోరుతూ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ అసోసియేషన్ నాయకులు, పట్టణ ప్రముఖులు, పద్మశాలీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో స్వర్ణం సాధించిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




వేములవాడ పట్టణంలో జరిగిన 3వ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే చాంఫియన్ షిప్-2023ఒకినావా మార్షయల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థి సంకు రిషికేశ్ స్వర్ణ పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతోపాటూ మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షణకు కరాటే లాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం విద్యార్థిని రిషికేశ్, కోచ్ అల్లె రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకంలో చట్ట బద్ధతలేని జివోలు

**నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల పట్ల చట్టబద్ధత లేని జీవోలను జారీ చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని తెలుగుదేశంపార్టీ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు నెల్లూరి దుర్గా ప్రసాద్ ఆరోపించారు. గురువా రం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 7, 8 వార్డులలో ఇంటింటికి తెలుగుదేంపార్టీ కార్యక్రమం అనంతరం పట్టణ కమిటి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ ం తాతా ౘలిక పథకాలతో ప్రజలకు ఆశ చూపుతూ కాలం గడుపుతుందని విమర్శించారు. తెలుగుదేశంపార్టీ సభ్య త్వ నమోదు వలన కేవలం పార్టీ కార్యకర్తలకు వచ్చే ప్రమాద బీమానే కాకుండా సామాన్య ప్రజలకు ఆనారోగ్యకర పరిస్థితిలో వివిధ ఆస్పత్రులలో చికిత్స లకు అయ్యే ఖర్చులలో రాయితీ పొందవచ్చన్నారు. పార్టీ బలోపేతానికి ప్ర తి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు పాల్వాయి రమేష్, మం డల కన్వీనర్ ఇంజమూరి వెంకటయ్య, టిడిపి నాయకులు పచ్చిపాల వెంకన్న, యడవెల్లి వెంకటరెడ్డి, పుల్లయ్య, చింతల నర్సింహారావు, చామ సైదులు, చందమళ్ల వెంకన న్న, శ్రీరాములు, బొల్లెద్దు నగేష్, బూషి నాగరాజు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కవ్వాల్ టైగర్ రిజార్వు ఫారెస్ట్ నేచర్ క్యాంప్

**కోరుట్ల, ప్రభాతవార్త**




నేషనల్ గ్రీన్ కార్ప్స్, అటవీ పర్యావరణ సంరక్షణ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో వన సందర్శన కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారంలో కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ నందు నేచర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, చెట్లను పెంచడం, వన్యప్రాణుల సంరక్షణ, పక్షి జాతులు, జంతు జాతులు, స్వతంత్ర్య ఆవాసాలను ప్రత్యక్షంగా చూపిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. జంగల్ సఫారిలో భాగంగా పలు రకాల జంతువులు, పక్షుల సమాజ ప్రవృత్తిని పరిచయం నేచర్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రాజెక్ట్ అదికారి విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్, మూర్తి, పెద రాజం, రాజగోపాల్, ప్రశాంతి, శారథ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన హద్దు రాళ్ల తొలగింపు

**కోరుట్ల, ప్రభాతవార్త**



మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలో అనాధికార లే-అవుట్లను టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఆధ్వర్యంలో టీపీఎస్ సిబ్బంది స్థానిక కల్లూర్‌రోడ్, అయిలాపూర్‌రోడ్, జగిత్యాల రోడ్, మెట్‌పల్లిరోడ్, ఆదర్శనగర్ ఏరియాల్లో పరిశీలించారు. కాగా ఆయా ఏరియాల్లో సుమారు 12ఎకరాల్లో అక్రమంగా ప్లాట్ల హద్దు రాళ్లు ఏర్పాటు చేయకుండా కేవలం పేపర్‌పై ప్లాట్లు విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, అటువంటి ప్లాట్లు కొన్న, అమ్మినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అనుమతులు ఇవ్వబడవని, మున్సిపల్ నుండి అట్టి ఏరియాల్లో అభివృద్ధి పనులు చేయబడవన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఇంటిపన్ను చెల్లించని గృహాలకు నల్లా కనెక్షన్‌లను తొలగిస్తామని తెలిపినా, ఇంటిపన్ను చెల్లించని గృహాలకు నల్లా కనెక్షన్ తొలగించారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అహర్నిశలు పాటుపడిన మహానుబావుడు పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలను వాసవీ క్లబ్ గ్రేటర్, వాసవీ వనిత సీనియర్ సిటీజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ నాయకులు మంచాల జగన్, అల్లాడి మహేష్, నేతి శ్రీకాంత్, రేగొండ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు విజయవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి...

### నోడల్ అధికారి ప్రతిరోజు పర్యవేక్షించాలి
### జిల్లాలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి
### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేసి,జిల్లాలో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి తొలిమెట్టు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధుల పట్ల అలసత్యం ప్రదర్శించకుండ ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు.ఎమ్ఈవోలు,ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు ఉన్నత పాఠశాలలను పర్యవేక్షించి పదవ తరగతి విద్యార్థులందరు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రోత్సహించాలని,మెను ప్రకారం విద్యార్థులకు అందించే విధంగా చూడాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా పర్యవేక్షించాలని మండల నోడల్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ శివకృష్ణ,జిల్లా కో ఆర్డినేటర్లు రాజేష్,దేవేంధర్‌రెడ్డి,అజీమ్,మండల విద్యాధికారులు,మండల ఎఫ్ఎల్ఎన్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు గురువారం ద్వితీయ భాష పరీక్షలు తెలుగు, హిందీ, ఉర్దూ, సాంస్క్రిట్, అరబిక్,ఒకేషనల్ విద్యార్థులకు జనరల్ ఫౌండేషన్ కోర్స్ సబ్జెక్టులలో ప్రశాంతంగా ముగిశాయి.జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌వి జూనియర్ కళాశాల,ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మంద మకరంద్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. ఏర్పాట్లను అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు చేసినారు.వారి వెంట పరీక్షల కన్వీనర్ బి.నారాయణ,డిఇసి సభ్యులు కె.గంగాధర్ తదితరులు ఉన్నారు.

## సందేహాలకు తావివ్వకుండా కేసుల వివరాలను నమోదు చేయాలి

### - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో సందేహాలకు తావునివ్వకుండా కేసుల వివరాలను నమోదు చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ రైటర్లకు సూచించారు.గురువారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో నిర్వహించిన రైటర్లు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లలో విదుల నిర్వహణలో రైటర్ల పాత్ర కీలకమన్నారు. ప్రతి కేసు విషయంలో ఎస్‌హెచ్ఓలకు సహాయకారిగా ఉండాలన్నారు.వివిధ కేసుల ఫైళ్ల నిర్వహణ కేసుల దర్యాప్తులకు సంబందించిన వివరాలు క్రమ పద్దతిలో ఉంచాలన్నారు.ప్రతి కేసులో ఇంటరాగేషన్ రిపోర్టులను సిసిటిఎన్ఎసి సిస్టంలో అప్లోడ్ చేయాలని అన్నారు. కేసుల వివరాల నమోదులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, సిఐ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల పట్టాలు పొందెందుకు పోరాటం

### - దళిత కుటుంబాలకు అండగా సీపీఐ పార్టీ
### - మరిమడ్ల పోడు భూములను పరిశీలన
### - సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడవెంకట్‌రెడ్డి





**కోనరావుపేట,ప్రభాతవార్త:** పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిద్దామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.గురువారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని పోడు భూములను పరిశీలించి, సాగుదారులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం భూమి లేని వారికి మూడెకరాల భూమిని అందజేస్తుందనీ, గద్దెనెక్కిందన్నారు. అందులో భాగంగా భూమి లేని నిరుపేదలు కొన్నేళ్లుగా భూములను సాగు చేసుకుంటే, అధికారులు అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. భూమిలేని వారికి వెంటనే పోడు భూముల పట్టాలను అందజేయాలన్నారు. గ్రామంలోని కొండం చెరువు వద్ద సాగు చేసుకుంటున్న పోడు భూములను దళితులేనని, వారికి వెంటనే ప్రభుత్వం పట్టాలను అందజేయాలని, లేని పక్షంలో సీపీఐ పార్టీ వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఎర్ర జెండలు నిరుపేదలకు, దళితులకు అండగా నిలుస్తుందన్నారు. అందులో భాగంగా మరిమడ్ల సాగుదారులకు మద్ధతు ప్రకటించడంతో పాటు వారికి పట్టాలు ఇప్పించే వరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు.ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణున, మండల కార్యదర్శి జాన్సన్, నాయకులు జంగం అంజయ్య, కదారి రాములు,దిలీప్, రాజు, నర్సయ్య, మహిళలు ఉన్నారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు

## ఎం.కృష్ణం రాజు సస్పెన్షన్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ ఎం.కృష్ణంరాజు ఈనెల 14న ఇబ్రహీంపట్నం బస్టాండ్‌లో మద్యం మత్తులో తాగి పడిపోయిన ఘటనపై జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష సీరియస్ అయ్యారు.ఈ ఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే విచారణ చేపట్టాల్సిందిగా జిల్లా విధ్యాధికారి జగన్మోహన్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాలతో జిల్లా విద్యాధికారి ఈ ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు.విచారణలో వాస్తవమని తేలడం,ఈనెల 14న సదరు ఉపాధ్యాయుడు పాఠశాల విధులకు గైర్హాజరు అయినట్లు గుర్తించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా విద్యాధికారి డా.బి.జగన్మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం ఎం.కృష్ణంరాజును సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలకు

## పాల్పడితే కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్



**వేములవాడ, ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినా, అక్రమంగా నిల్వ చేసినా రవాణాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు మారుతి పర్శరాం సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పరిధిలోని కొడిముంజ ఆర్అండ్ఆర్ కాలనీలోని వివిధ ప్రదేశాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 180 ట్రిప్పుల ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా 6303022572 కు నేరుగా సమాచారం అందించవచ్చుని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

### ఇంటర్ రెండవ రోజు పరీక్షకు

## 5611 మంది హాజరు

### - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్ పరీక్ష రెండవ రోజు ప్రశాంతంగా జరిగిందని, గురువారం రోజున ఇంటర్ రెండవ సంవత్సరం రెండవ భాషా పేపర్ 2 పరీక్ష జరుగగా, 5611 మంది పరీక్షకు హాజరు కాగా, 170 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గురువారం జనరల్, వొకేషనల్ కలిపి 5781 మంది ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, 5611 మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని,ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, 170 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 4707 మందికి గాను 4583 మంది హాజరు కాగా, 124 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1074 మందికి గాను 1028 మంది హాజరు కాగా, 46 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా ఈ రోజు 97.05 శాతం హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.